జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

NIZAMABAD EDITION



నిజామాబాద్ గురువారం 12 నవంబర్ 2026 సంపుటి : 16 సంచిక : 283 పేజీలు : 8 వెల : 1/- RNI No. TELTEL/2010/35558

శ్రీ విరాభవ నామ సంవత్సరం ఆషాఢ మాసం గ్రీష్మ ఋతువు దక్షిణాయణం సూర్యోదయం: 5.42 । సూర్యాస్తమయం: 6.22 చంద్రోదయం: 4.57 । చంద్రాస్తమయం: 5.20 తిథి: బహుళ చతుర్దశి రా. 1.37 వరకు, తదుపరి అమావాస్య నక్షత్రం: పుష్యమి సా. 10.20 వరకు, తదుపరి ఆశ్లేష యోగం: సిద్ధి రా. 8.18 వరకు, తదుపరి వృతీపాత కరణం: భద్ర మ. 2.45 వరకు, తదుపరి శకుని రా. 1.37 వరకు, తదుపరి

Published from NIZAMABAD, WARANGAL, RANGAREDDY, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

కొనుగోలు కేంద్రాల్లో తీవ్ర ఇబ్బందులు





కామారెడ్డి అధునాతన సాంకేతిక పద్ధతులు అందుబాటులో ఉన్న ఈ రోజుల్లోనూ అన్నదాతలు ఇబ్బందులు పడుతూనే ఉన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యం.. రైతు సహకార సంఘాల అలసత్వం కారణంగా రైతులు ఆర్థికంగా చిత్తవుతున్నారు. ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని ఆరబెట్టడం, అందులోని తాలు, తప్పను వేరు చేసేందుకు నానా తంటాలు పడుతున్నారు. తప్పనిసరి పరిస్థితుల్లో ఆటోమెటిక్ ప్యాడీ క్లీనర్లు కలిగిన ప్రైవేటు వ్యక్తులను ఆశ్రయిస్తున్నారు. గంటకు రూ.800 చొప్పున చెల్లించి ధాన్యాన్ని విక్రయించేందుకు సిద్ధం చేసుకుంటున్నారు. ఈ అదనపు ఖర్చు అన్నదాతలపై మరింత ఆర్థిక భారాన్ని మోపుతోంది.

ప్యాడీ క్లీనర్లే ప్రధాన సమస్య

ధాన్యం కొనుగోలు కేంద్రాలకు జిల్లా మార్కెటింగ్ శాఖ ప్యాడీ క్లీనర్లను కేటాయించినప్పటికీ.. వాటిల్లో చాలా వరకు సరిగ్గా పనిచేయడం లేదు. గతంలో కొనుగోలు చేసిన ప్యాడీ క్లీనర్లకు ఒక్కో దానికి సుమారు రూ.75 వేలు వెచ్చించి మొత్తం 88 ప్యాడీ క్లీనర్లకు ఆటోమెటిక్ మోటార్లను అమర్చారు. అయినా వాటి వల్ల ఎలాంటి ఫలితం ఉండడం లేదు. రైతులు కరెంట్ తీగల నుంచి నేరుగా విద్యుత్తు సరఫరా చేస్తుండడంతో వోల్టేజ్ సమస్యతో అవి నిరుపయోగంగా మారుతున్నాయి. నిర్వహణ లోపం కారణంగా రూ.లక్షలు ఖర్చు చేసి బిగించిన ఆటోమెటిక్ మోటార్లు అలంకారప్రాయంగా మిగులుతుండటం గమనార్హం.

పట్టాలెక్కని ప్రతిపాదనలు

అన్నదాతల అవసరాన్ని ఆసరాగా చేసుకుంటున్న ఆటోమెటిక్ ప్యాడీ క్లీనర్లు కలిగిన ప్రైవేటు వ్యక్తులు గంటకు రూ.800 చొప్పున వసూలు చేస్తున్నారు. గతంలో జిల్లాలోని 55 ప్రాథమిక సహకార సంఘాలకు ఆటోమెటిక్ ప్యాడీ క్లీనర్లు మంజూరు చేయాలని ప్రతిపాదనలు పంపించినా.. సంబంధిత శాఖ నుంచి స్పందన కరవైంది.

మౌలానా అబుల్ కలాం ఆజాద్ ఆశయాల సాధనకు కృషి చేయాలి



జాతీయ విద్యా, మైనారిటీ సంక్షేమ దినోత్సవ వేడుకల్లో ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ ముఖ్య అతిథిగా పాల్గొన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

ప్రజలకు మేలు జరిగేలా భూముల రీసర్వే చేపట్టాలి

నవంబర్ నెలాఖరులోగా తొలి విడత రీసర్వే పూర్తి చేయాలి

రీసర్వేలో పారదర్శకత, నాణ్యతకు పెద్దపీట.. తప్పులకు తావిస్తే కఠిన చర్యలు

అక్రమాలకు పాల్పడే అధికారులపై సస్పెన్షన్‌తో పాటు క్రిమినల్ కేసులు

జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశాలు



కామారెడ్డి ప్రతినిధి నవంబర్ 11 (ప్రజాజ్యోతి) రాష్ట్రంలో భూముల రీసర్వే ప్రక్రియను ప్రజలకు మేలు జరిగేలా, ఎలాంటి భూ వివాదాలకు తావులేకుండా పకడ్బందీగా, పూర్తి పారదర్శకతతో నిర్వహించాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అధికారులను ఆదేశించారు. రీసర్వేలో నాణ్యతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, కేవలం పనులు వేగంగా పూర్తి చేయాలనే తొందరపాటుతో తప్పులు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టం చేశారు. నవంబర్ నెలాఖరులోగా ప్రతి జిల్లాలో తొలి విడతకు ఎంపిక చేసిన 70 గ్రామాలతో పాటు నక్షా లేని గ్రామాల్లో రీసర్వే ప్రక్రియను పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్దేశించారు.బుధవారం హైదరాబాద్ నుంచి రెవెన్యూ శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్, ఇతర ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో భూముల రీసర్వేపై

కల్తీ కల్లు దందా.. దాడులు చేసినా ఆగని విక్రయాలు!





దామరంచలో నార్కోటిక్ పోలీసుల మెరుపు దాడి.. ఇద్దరిపై కేసు

అసలు సరఫరాదారు విజయ్ గౌడ్ ఎక్కడ?

కల్తీ కల్లు వెనుక ఎవరున్నారు.. అధికారుల అండదండలు ఉన్నాయా?

మౌలానా అబుల్ కలాం ఆజాద్ ఆశయాల సాధనకు కృషి చేయాలి

జాతీయ విద్యా, మైనారిటీ సంక్షేమ దినోత్సవ వేడుకల్లో ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్

ముఖ్య అతిథిగా పాల్గొన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి





కామారెడ్డి టౌన్ నవంబర్ 11 (ప్రజాజ్యోతి) భారతదేశ విద్యా రంగ అభివృద్ధికి, మైనారిటీల సంక్షేమానికి విశేష కృషి చేసిన మహనీయుడు, భారత తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ అన్నారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ 138వ జయంతిని పురస్కరించుకుని బుధవారం హైదరాబాద్‌లోని సేవాలాల్ బంజారా భవన్‌లో నిర్వహించిన జాతీయ విద్యా, మైనారిటీ సంక్షేమ దినోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్‌తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ సలహాదారులు, మైనారిటీ సంక్షేమ శాఖ ఉన్నతాధికారులు, వివిధ కార్పొరేషన్లు, బోర్డుల చైర్మన్లు, ప్రతినిధులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ దేశానికి అందించిన సేవలను, ముఖ్యంగా విద్యా రంగంలో ఆయన చేసిన కృషిని స్మరించుకున్నారు. విద్య ద్వారానే సమాజంలో సమానత్వం, అభివృద్ధి సాధ్యమవుతుందని చాటిచెప్పిన ఆజాద్ ఆశయాలకు అనుగుణంగా విద్యా అవకాశాలను ప్రతి ఒక్కరికీ అందుబాటులోకి తీసుకురావాల్సిన అవసరాన్ని ఈ సందర్భంగా గుర్తుచేశారు. దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన మౌలానా అబుల్ కలాం ఆజాద్, స్వతంత్ర భారత తొలి విద్యాశాఖ మంత్రిగా విద్యా వ్యవస్థ పటిష్టతకు పునాదులు వేశారు. విద్య, సామాజిక సమానత్వం, మైనారిటీల అభ్యున్నతి కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పలువురు వక్తలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీలు వేం నరేందర్ రెడ్డి, అనిల్ కుమార్ యాదవ్, ప్రభుత్వ సలహాదారు వి. హనుమంతరావు, మాజీ మంత్రి దానం నాగేందర్, టీఎంఆర్ఈఐఎస్ వైస్ చైర్మన్ ఫహీం ఖురేషి, తెలంగాణ ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హమ్దాన్, తెలంగాణ రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ సయ్యద్ అజ్మతుల్లా హుస్సేనీ, హజ్ కమిటీ చైర్మన్ అఫ్జల్ బియాబానీ, మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఉబైదుల్లా కొత్వాల్, మైనారిటీ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ అహ్మద్ నదీమ్, కార్యదర్శి బి. షఫీవుల్లాతో పాటు పలువురు ప్రముఖులు, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

కేసీఆర్‌పై జానపద గాయకుడు సంగి రఘు రూపొందించిన పాట ఆవిష్కరణ

పాటను ఆవిష్కరించిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రామన్న, మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్

సంగి రఘును అభినందించిన బీఆర్ఎస్ నాయకులు



కామారెడ్డి రూరల్, నవంబర్ 11 (ప్రజాజ్యోతి) కామారెడ్డి నియోజకవర్గంలోని క్యాసంపల్లి గ్రామానికి చెందిన ప్రముఖ జానపద గాయకుడు సంగి రఘు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై నూతనంగా రూపొందించిన జానపద గీతాన్ని బుధవారం బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ (రామన్న), కామారెడ్డి మాజీ శాసనసభ్యులు గంప గోవర్ధన్, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఎం.కె. ముజీబుద్దీన్ కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ కేసీఆర్‌పై అద్భుతమైన పాటను రూపొందించి ఆలపించిన సంగి రఘును ప్రత్యేకంగా అభినందించారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో కేసీఆర్ పోషించిన కీలక పాత్ర, తెలంగాణ అభివృద్ధికి చేసిన కృషిని పాటల రూపంలో ప్రజలకు చేరవేయడం అభినందనీయమని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్ర ఉద్యమ చరిత్ర, రాష్ట్ర అభివృద్ధి, కేసీఆర్ నాయకత్వంలోని పాలనకు సంబంధించిన అంశాలపై మరిన్ని పాటలు రూపొందించి ప్రజల్లోకి తీసుకెళ్లాలని రఘుకు సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి గూడెం బాలరాజ్, బీఆర్ఎస్ పట్టణ యువజన విభాగం అధ్యక్షులు చెలిమెల భాను ప్రసాద్, క్యాసంపల్లి సర్పంచ్ అడప శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

కల్తీ కల్లు దందా.. దాడులు చేసినా ఆగని విక్రయాలు!

దామరంచలో నార్కోటిక్ పోలీసుల మెరుపు దాడి.. ఇద్దరిపై కేసు

అసలు సరఫరాదారు విజయ్ గౌడ్ ఎక్కడ?

కల్తీ కల్లు వెనుక ఎవరున్నారు.. అధికారుల అండదండలు ఉన్నాయా?





బీర్కూర్, నవంబర్ 11 (ప్రజాజ్యోతి): కల్తీ కల్లు దందా యథేచ్ఛగా సాగుతోంది.. దాడులు జరుగుతున్నా విక్రయాలు మాత్రం ఆగడం లేదు.. ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్న కల్తీ కల్లు వ్యాపారులపై చర్యలు తీసుకోవడంలో అధికారుల తీరు అనుమానాలకు తావిస్తోంది. బీర్కూర్ మండలం దామరంచ గ్రామంలో నార్కోటిక్ పోలీసులు నిర్వహించిన దాడి ఈ వ్యవహారాన్ని మరోసారి తెరపైకి తెచ్చింది. మంగళవారం సాయంత్రం దామరంచలోని కల్లు దుకాణంపై నార్కోటిక్ పోలీసులు మెరుపు దాడి నిర్వహించారు. కల్లు సేవించిన పలువురి మూత్ర నమూనాలను పరీక్షించగా, కల్లులో మత్తు పదార్థాలు కలిపినట్లు విచారణలో వెల్లడైందని పోలీసులు తెలిపారు. ఈ ఘటనలో టీఎఫ్‌టీ లైసెన్స్‌దారుడు రవీందర్ గౌడ్, దుకాణ నిర్వాహకుడు పండరి గౌడ్‌పై బీర్కూర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు.

అసలు సరఫరాదారు ఎవరు?

కల్తీ కల్లు దామరంచలో తయారవడం లేదని, బాన్సువాడ మండలం పోచారం గ్రామంలో తయారు చేసి రాత్రి వేళల్లో దామరంచకు సరఫరా చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఎక్సైజ్ నిబంధనలకు విరుద్ధంగా మరో మండలానికి కల్తీ కల్లు తరలించి విక్రయిస్తున్న వ్యవహారంలో అసలు పాత్రధారులపై చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

అయితే దాడిలో దుకాణ నిర్వాహకులు, లైసెన్స్‌దారులపై కేసులు నమోదు కాగా, కల్తీ కల్లు సరఫరా చేస్తున్న అసలు వ్యక్తి వ్యవహారం మాత్రం ప్రశ్నార్థకంగా మారింది. కల్తీ కల్లు సరఫరా చేసిన విజయ్ గౌడ్‌పై కేసు నమోదు చేస్తామని, అతని కోసం గాలిస్తున్నామని నార్కోటిక్ ఎస్సై పూర్ణేశ్వర్ వెల్లడించారు.

అధికారుల పర్యవేక్షణ ఎక్కడ?

బాన్సువాడ ఎక్సైజ్ శాఖ పరిధిలో కల్తీ కల్లు విక్రయాలు జరుగుతున్నాయనే ఆరోపణలు గత కొంతకాలంగా వినిపిస్తున్నాయి. కల్లు తయారీ కేంద్రం నుంచి ఇతర మండలాలకు సరఫరా జరుగుతున్నప్పటికీ సంబంధిత అధికారులు ఎందుకు అడ్డుకోలేకపోతున్నారనే ప్రశ్నలు వ్యక్తమవుతున్నాయి. కొందరు ఎక్సైజ్ అధికారుల అండదండలతోనే కల్తీ కల్లు వ్యాపారం సాగుతోందనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. ఈ ఆరోపణలపై సమగ్ర విచారణ జరిగితేనే వాస్తవాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.

దాడుల తర్వాత కూడా విక్రయాలు కొనసాగుతున్నాయా?

నార్కోటిక్ పోలీసులు దాడి చేసి కేసులు నమోదు చేసినప్పటికీ దామరంచలో కల్లు విక్రయాలు యథావిధిగా కొనసాగుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. కల్తీ కల్లు సేవించి ఎవరైనా ప్రాణాలు కోల్పోతే బాధ్యత ఎవరిది? లైసెన్స్‌దారులదా.. దుకాణ నిర్వాహకులదా.. కల్తీ కల్లు తయారు చేసి సరఫరా చేస్తున్న అసలు వ్యక్తులదా?

ప్రజల ఆరోగ్యాన్ని ప్రమాదంలోకి నెట్టుతున్న కల్తీ కల్లు దందాపై ఉన్నతాధికారులు స్పందించాలని, పోచారం నుంచి దామరంచకు కల్తీ కల్లు సరఫరా వ్యవహారంపై సమగ్ర విచారణ జరపాలని, అసలు సరఫరాదారులతో పాటు బాధ్యులైన అధికారుల పాత్రను కూడా వెలికితీయాలని ప్రజలు కోరుతున్నారు.

బాలికలకు హెచ్‌పీవీ వ్యాక్సినేషన్



ప్రజా జ్యోతి,లింగంపేట్ నవంబర్ 11 లింగంపేట మండలంలోని శెట్టిపల్లి గ్రామంలో బాలికల్లో గర్భాశయ ముఖద్వార క్యాన్సర్‌ను నివారించేందుకు ప్రభుత్వం చేపట్టిన హెచ్‌పీవీ (హ్యూమన్ పాపిలోమా వైరస్) వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని శెట్టిపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా 9 నుంచి 14 సంవత్సరాల వయస్సు గల బాలికలకు హెచ్‌పీవీ వ్యాక్సిన్ ప్రాధాన్యత, దాని ఉపయోగాలపై వైద్య సిబ్బంది అవగాహన కల్పించారు. అనంతరం ఏఎన్‌ఎం వైద్యాధికారి డాక్టర్ శ్యామబిందు, సబ్ యూనిట్ ఆఫీసర్ వెంకట్ నారాయణ ఆధ్వర్యంలో మొత్తం 50 మంది బాలికలకు గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నివారణ టీకాలు వేశారు.ఈ సందర్భంగా వైద్యాధికారులు మాట్లాడుతూ బాలికల ఆరోగ్య పరిరక్షణకు హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ ఎంతో ఉపయోగకరమని తెలిపారు. అర్హత కలిగిన 9--14 సంవత్సరాల బాలికలందరూ ఈ టీకాను తప్పనిసరిగా వేయించుకోవాలని తల్లిదండ్రులకు సూచించారు. బాలికల భవిష్యత్తు ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టిందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం శోభారాణి, ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మట్టి పరీక్షల ఆధారంగా సమతుల్య ఎరువుల వినియోగం చేపట్టాలి: ఏవో అనిల్ కుమార్



ప్రజా జ్యోతి,లింగంపేట్ నవంబర్ 11 లింగంపేట: రైతులు తప్పనిసరిగా భూసార పరీక్షలు చేయించి, నేల స్వభావానికి అనుగుణంగా సమతుల్య ఎరువులను వినియోగించాలని మండల వ్యవసాయ అధికారి అనిల్ కుమార్సూచించారు.లింగంపేట మండలం మాల్కోట్ సంగం నాయక్ తండాలో బుధవారం 'భూమి బచావో అభియాన్' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో అనిల్ కుమార్ మాట్లాడుతూ రైతులు పంటల సాగులో శాస్త్రీయ పద్ధతులను పాటించాలని, విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు తప్పనిసరిగా బిల్లులు తీసుకోవాలని సూచించారు.నేల సారాన్ని కాపాడేందుకు నీటి లభ్యతకు అనుగుణంగా పంటలు సాగు చేయాలని, పంట అవశేషాలను కాల్చకుండా నేలలో కలియదున్నాలని, పంటల వైవిధ్యీకరణకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ సస్కు, ఉపసర్పంచ్ శివరామ్, ఏఈవో సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

శెట్పల్లి సంగారెడ్డిలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులకు శ్రీకారం



ప్రజా జ్యోతి,లింగంపేట్ నంబర్ 11 లింగంపేట మండలంలోని శెట్పల్లి,సంగారెడ్డి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ కార్యక్రమం ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఇందిరమ్మ కమిటీ ఆధ్వర్యంలో లబ్ధిదారు దారబోయిన పెంటమ్మ ఇంటి నిర్మాణానికి ముగ్గు వేసి పనులను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ ప్రభుత్వం పేదలకు సొంతింటి కలను సాకారం చేసేందుకు ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తోందని తెలిపారు. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇల్లు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ నీల రాజు, వార్డు సభ్యుడు రాజు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ విద్యా దినోత్సవ వేడుకలు



ప్రజా జ్యోతి,లింగంపేట్ నవంబర్ 11 లింగంపేట్ మండల కేంద్రంలోని మైనారిటీ గురుకుల పాఠశాలలో మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకుని జాతీయ విద్యా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల సిబ్బంది ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన దేశానికి, విద్యారంగానికి చేసిన సేవలను గుర్తుచేసుకున్నారు. స్వతంత్ర భారతదేశ తొలి విద్యాశాఖ మంత్రిగా పనిచేసిన మౌలానా అబుల్ కలాం ఆజాద్ విద్యారంగ అభివృద్ధికి విశేష కృషి చేశారని, విద్య ద్వారానే సమాజ అభివృద్ధి సాధ్యమని ఆయన నమ్మారని వక్తలు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సంతోష్, చందర్, లింగం, అయాజ్, జబీన్ సుల్తానా తదితరులు పాల్గొన్నారు.

లింగాయిపల్లిలో మహిళా సంఘం భవనానికి మార్క్‌ఔట్

వి.బి.జి. రామ్‌జీ నిధులతో రూ.10 లక్షలతో భవన నిర్మాణానికి శ్రీకారం



కామారెడ్డి రూరల్, నవంబర్ 11 (ప్రజాజ్యోతి) కామారెడ్డి మండలం లింగాయిపల్లి గ్రామంలో మహిళా సంఘం భవన నిర్మాణానికి అడుగులు పడ్డాయి. వి.బి.జి. రామ్‌జీ నిధుల ద్వారా మంజూరైన రూ.10 లక్షల వ్యయంతో చేపట్టనున్న మహిళా సంఘం భవన నిర్మాణానికి గ్రామ సర్పంచ్ రాజయ్య ఆధ్వర్యంలో మార్క్‌ఔట్ కార్యక్రమం నిర్వహించారు. మహిళల సౌకర్యార్థం ప్రత్యేక భవనం నిర్మించేందుకు చర్యలు చేపట్టడం పట్ల మహిళా సంఘం సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శిరీష, వార్డు సభ్యులు సోమిశెట్టి స్వామి, తోట లక్ష్మి, పెద్దపల్లి స్వామి, తోట ఉదయ్, వీఓఏ అధ్యక్షురాలు బాలమణి, సభ్యులు మమత, నర్సవ్వ, గ్రామ పెద్దలు తోట లింగం, గ్రామస్తులు, మహిళా సంఘం సభ్యులు, గ్రామ పంచాయతీ కార్యదర్శి నవనీత, ఫీల్డ్ అసిస్టెంట్ భూపతి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం

ప్రజా జ్యోతి,లింగంపేట్ నవంబర్ 11 లింగంపేట్ మండలంలోని పోల్కంపేట్ గ్రామానికి మహిళా సంఘ భవనం మంజూరు కావడంతో గ్రామ మహిళా సంఘం నాయకులు, కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. గ్రామ మహిళల అవసరాన్ని గుర్తించి, అడిగిన వెంటనే మహిళా సంఘ భవనాన్ని మంజూరు చేసిన ఎమ్మెల్యే మదన్ మోహన్ రావుకు, మంత్రి సీతక్కకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మహిళా సంఘ భవనం మంజూరుతో గ్రామంలోని మహిళలకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని వారు పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో మహిళా సంఘం నాయకులు, కాంగ్రెస్ నాయకులతో పాటు గ్రూజూ చైర్మన్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



హాస్టల్‌కు వెళ్తూ మార్గమధ్యంలో ఇద్దరు విద్యార్థులు అదృశ్యం



నందిపేట్ (శేక్ జీ, ప్రజాజ్యోతి): నందిపేట్ మండలం కుదన్‌పూర్ ఎస్సీ హాస్టల్‌లో 8, 9వ తరగతులు చదువుతున్న ఇద్దరు విద్యార్థులు ఇంటి నుంచి హాస్టల్‌కు వెళ్లే మార్గమధ్యంలో అదృశ్యమయ్యారు. దీపావళి సెలవులకు మక్లూర్ మండలం ధర్మోర గ్రామంలోని ఇంటికి వెళ్లిన వీరు, మంగళవారం సాయంత్రం తిరిగి హాస్టల్‌కు బయలుదేరారు. కుటుంబసభ్యులు ఆంధ్రనగర్ వద్ద ఒకరి బైక్ ఎక్కించి పంపారు. అయితే పిల్లలు హాస్టల్‌కు చేరకపోవడంతో వార్డెన్ తల్లిదండ్రులకు ఫోన్ చేశారు. తల్లిదండ్రులు ఎక్కడ వెతికినా ఆచూకీ లభించకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారని నందిపేట్ ఎస్సై వినయ్ తెలిపారు. ఒక బాలుడు లేత ఊదా రంగు హాఫ్ హ్యాండ్ టీ-షర్ట్, నీలం ప్యాంట్; మరో బాలుడు ఎరుపు రంగు ఫుల్ హ్యాండ్స్ షర్ట్, నీలం ప్యాంట్ ధరించి ఉన్నారు. వీరి ఆచూకీ తెలిసినవారు నందిపేట్ ఎస్సైకి లేదా సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని కోరారు

చదువుకున్న పాఠశాలపై మమకారం.

కామారెడ్డి రూరల్ నవంబర్ 11 ప్రజా జ్యోతి . సొంత ఊరి విద్యార్థుల భవిష్యత్తుపై బాధ్యత.. ఈ రెండింటినీ కలిపి ఆచరణలో చూపిస్తూ పీఏసీఎస్ చైర్మన్ గూడెం శ్రీనివాస్ రెడ్డి ఆదర్శంగా నిలిచారు. తాను విద్యాభ్యాసం చేసిన పాఠశాల అభివృద్ధికి తన వంతు సహకారం అందించాలనే గొప్ప సంకల్పంతో గూడెం గ్రామ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు రెండు జతల చొప్పున స్పోర్ట్స్ డ్రెస్‌లను పంపిణీ చేశారు. కామారెడ్డి మండలం గూడెం గ్రామానికి చెందిన పీఏసీఎస్ చైర్మన్ గూడెం శ్రీనివాస్ రెడ్డి తాను కూడా ఇదే పాఠశాలలో చదువుకున్నానని, తనలాగే తమ గ్రామంలోని విద్యార్థులు కూడా ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల అభివృద్ధి చెందడంతో పాటు విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలనే ఉద్దేశంతో సుమారు 70 నుంచి 80 మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి రెండు జతల చొప్పున స్పోర్ట్స్ డ్రెస్‌లను తన సొంత ఖర్చులతో అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. తాను చదువుకున్న పాఠశాలలో నేటి విద్యార్థులు చదువుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. గ్రామంలోని పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన పిల్లలు ఆర్థిక





ఇబ్బందులు లేకుండా విద్యతో పాటు క్రీడల్లోనూ రాణించాలని అన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని, క్రీడల్లో ప్రతిభ కనబరిచి పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. సొంత ఊరి బడి అభివృద్ధికి తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని స్పష్టం చేశారు. తాను చదువుకున్న పాఠశాల విద్యార్థుల కోసం శ్రీనివాస్ రెడ్డి ముందుకొచ్చి రెండు జతల స్పోర్ట్స్ డ్రెస్‌లను అందించడం పట్ల గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. సొంత ఊరి అభివృద్ధితో పాటు ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని, శ్రీనివాస్ రెడ్డి చూపిన చొరవ ఇతరులకు కూడా స్ఫూర్తిదాయకమని కొనియాడారు.

కిడ్నీ వ్యాధులకు ముందస్తు సంకేతాలు

ప్రజా జ్యోతి, లింగంపేట్ నవంబర్ 11



కిడ్నీ వ్యాధుల లక్షణాలను నిర్లక్ష్యం చేయొద్దు, వైద్యులు సూచనలు శరీరంలో కనిపించే కొన్ని మార్పులు కిడ్నీ సమస్యలకు ముందస్తు సంకేతాలు కావచ్చని వైద్యులు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా కళ్ల చుట్టూ వాపు, పాదాలు ఉబ్బడం, మూత్రంలో తరచూ నురుగు కనిపించడం వంటి లక్షణాలను నిర్లక్ష్యం చేయకూడదని సూచిస్తున్నారు.ఉదయం నిద్రలేవగానే కళ్ల చుట్టూ వాపు కనిపించడం, కాళ్లు, పాదాలు ఉబ్బడం, చర్మంపై నిరంతరం దురద రావడం, చర్మం పాలిపోవడం వంటి మార్పులు కిడ్నీల పనితీరులో సమస్యలకు సంకేతాలు కావచ్చు. అలాగే రోజంతా అలసటగా ఉండటం, ఏకాగ్రత తగ్గడం, నిద్రలేమి వంటి సమస్యలు కూడా కిడ్నీ ఆరోగ్యంపై ప్రభావాన్ని సూచించవచ్చని వైద్యులు చెబుతున్నారు. ఈ లక్షణాలు కనిపించినంత మాత్రాన కిడ్నీ వ్యాధి ఉన్నట్లు నిర్ధారించలేమని, అయితే నిర్లక్ష్యం చేయకుండా వైద్యులను సంప్రదించి అవసరమైన రక్త, మూత్ర పరీక్షలు చేయించుకోవాలని సూచిస్తున్నారు. ముందస్తుగా గుర్తించి తగిన చికిత్స తీసుకుంటే కిడ్నీ సమస్యల తీవ్రతను తగ్గించుకోవచ్చని వైద్య నిపుణులు పేర్కొంటున్నారు.

హోంగార్డు ప్రోత్సాహం.. కుమార్తె ప్రతిభకు రాష్ట్రస్థాయి పతకం!

షూటింగ్ పోటీల్లో సత్తాచాటిన పెరమ్ అక్షిత..

10 మీటర్ల ఎయిర్ పిస్టల్ విభాగంలో కాంస్య పతకం

జాతీయస్థాయి పోటీలకు అర్హత.. తండ్రి పెరమ్

స్వామి ప్రోత్సాహం, అక్షిత పట్టుదలకు జిల్లా ఎస్పీ ప్రశంసలు

అక్షిత విజయం కామారెడ్డి జిల్లాకే గర్వకారణం -- ఎస్పీ ఎం. రాజేష్ చంద్ర



కామారెడ్డి, ప్రతినిధి నవంబర్ 11 (ప్రజాజ్యోతి) కుటుంబ ఆర్థిక, ఉద్యోగ బాధ్యతలతో నిత్యం విధుల్లో నిమగ్నమై ఉన్నప్పటికీ, తన కుమార్తెలో దాగి ఉన్న క్రీడా ప్రతిభను గుర్తించి ప్రోత్సహించిన ఓ హోంగార్డు తండ్రి కృషి ఫలించింది. తండ్రి అందించిన ప్రోత్సాహానికి తన ప్రతిభ, పట్టుదల, నిరంతర సాధనను జోడించిన కుమార్తె రాష్ట్రస్థాయి క్రీడా పోటీల్లో పతకం సాధించి జాతీయస్థాయి పోటీలకు అర్హత సాధించింది. ఈ విజయం తండ్రికి ఆనందాన్ని అందించడమే కాకుండా కామారెడ్డి జిల్లాకు, పోలీస్ శాఖకు ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చింది. కామారెడ్డి జిల్లా సదాశివనగర్ పోలీస్ స్టేషన్‌లో హోంగార్డుగా విధులు నిర్వహిస్తున్న పెరమ్ స్వామి కుమార్తె పెరమ్ అక్షిత 70వ రాష్ట్రస్థాయి ూ+ఖీ× షూటింగ్ ఛాంపియన్‌షిప్‌లో అద్భుత ప్రతిభ కనబరిచింది. 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ విభాగంలో పోటీపడి కాంస్య పతకాన్ని కైవసం చేసుకోవడంతో పాటు జాతీయస్థాయి పోటీలకు అర్హత సాధించి తన సత్తా చాటింది.

తండ్రి ప్రోత్సాహం.. కుమార్తెకు విజయ సోపానం!

విధి నిర్వహణలో భాగంగా పోలీస్ శాఖలో ప్రజలకు సేవలందిస్తున్న పెరమ్ స్వామి, తన కుమార్తె అక్షితలోని షూటింగ్ క్రీడా ఆసక్తిని, ప్రతిభను చిన్నప్పటి నుంచే గుర్తించారు. ఆమెకు ఇష్టమైన క్రీడలో రాణించేందుకు అవసరమైన ప్రోత్సాహాన్ని అందిస్తూ ముందుకు నడిపించారు. కుమార్తె లక్ష్యాన్ని తన లక్ష్యంగా భావించి ఆమె సాధనకు అండగా నిలిచారు. తండ్రి నమ్మకాన్ని వమ్ము చేయకుండా అక్షిత క్రమశిక్షణతో సాధన చేస్తూ రాష్ట్రస్థాయి పోటీల్లో కాంస్య పతకం సాధించడం విశేషం. సాధారణ హోంగార్డు కుటుంబం నుంచి జాతీయస్థాయి క్రీడా వేదిక వరకు అక్షిత ప్రయాణం ఎంతోమందికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తోంది.

అక్షిత, తండ్రికి జిల్లా ఎస్పీ ప్రత్యేక అభినందనలు

రాష్ట్రస్థాయి షూటింగ్ పోటీల్లో పతకం సాధించి జాతీయస్థాయికి ఎంపికైన అక్షితతో పాటు ఆమె తండ్రి హోంగార్డు పెరమ్ స్వామిని బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయానికి ఆహ్వానించిన జిల్లా ఎస్పీ ఎం. రాజేష్ చంద్ర, ఐపీఎస్, వారిని ప్రత్యేకంగా అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. అక్షిత సాధించిన విజయాన్ని ప్రశంసిస్తూ ఆమెకు భవిష్యత్తులో మరిన్ని విజయాలు దక్కాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. విధి నిర్వహణలో బాధ్యతలు నిర్వర్తిస్తూనే తన కుమార్తెలోని క్రీడా ప్రతిభను గుర్తించి, ఆమె లక్ష్య సాధనకు అవసరమైన ప్రోత్సాహం అందించిన పెరమ్ స్వామి కృషి అభినందనీయమని పేర్కొన్నారు. పిల్లల్లో దాగి ఉన్న ఆసక్తి, ప్రతిభను తల్లిదండ్రులు గుర్తించి సరైన సమయంలో ప్రోత్సహిస్తే వారు తమకు నచ్చిన రంగాల్లో ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని తెలిపారు.

విద్యార్థులకు ఆదర్శంగా అక్షిత విజయం

అక్షిత సాధించిన ఈ విజయం ఇతర విద్యార్థులకు ఆదర్శప్రాయమని ఎస్పీ పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి తనలోని ప్రతిభను గుర్తించి, నిర్దేశించుకున్న లక్ష్యంపై దృష్టి సారించి క్రమశిక్షణ, పట్టుదలతో నిరంతరం కృషి చేయాలని సూచించారు. క్రీడలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, ఏకాగ్రత, క్రమశిక్షణను పెంపొందిస్తాయని తెలిపారు. అక్షిత జాతీయస్థాయి పోటీల్లోనూ ఇదే స్ఫూర్తితో రాణించి మరిన్ని పతకాలు సాధించాలని, తద్వారా తల్లిదండ్రులకు, కామారెడ్డి జిల్లాకు, పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఒక హోంగార్డు తండ్రి తన కుమార్తె ప్రతిభను గుర్తించి అందించిన ప్రోత్సాహం, కుమార్తె కష్టపడి సాధించిన విజయం అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నాయని పోలీస్ అధికారులు ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (అడ్మిన్) కె. నరసింహారెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ సంపత్ కుమార్, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొని అక్షితను అభినందించారు.

క్యాసంపల్లి తండాలో వి.బి.జి. రామ్ జీ పనుల తనిఖీ

కూలీల వద్దకు వెళ్లి పనులపై అవగాహన కల్పించిన టీఏ మదన్ సింగ్, సర్పంచ్ భూక్యా శ్రీనివాస్

కూలీల సమస్యలు అడిగి తెలుసుకుంటూ పనుల పురోగతిపై ఆరా



కామారెడ్డి రూరల్, నవంబర్ 11 (ప్రజాజ్యోతి) కామారెడ్డి మండలం క్యాసంపల్లి తండా గ్రామంలో వి.బి.జి. రామ్ జీ పథకం కింద చేపడుతున్న పనులను టీఏ మదన్ సింగ్ క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ భూక్యా శ్రీనివాస్‌తో కలిసి పనులు జరుగుతున్న ప్రదేశానికి వెళ్లి కూలీలతో నేరుగా మాట్లాడారు.కూలీలకు పనుల ప్రాధాన్యతను వివరిస్తూ, పథకం లక్ష్యాలు, పనుల నిర్వహణ విధానం, కూలీలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. పనుల్లో నాణ్యత, పారదర్శకత పాటించాలని సూచించారు. కూలీలకు ఎదురవుతున్న ఇబ్బందులు, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామ అభివృద్ధిలో కూలీల భాగస్వామ్యం ఎంతో కీలకమని, ప్రభుత్వ పథకాల ద్వారా కల్పిస్తున్న ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా సూచించారు. ప్రజలకు ఉపయోగపడే పనులను సమర్థవంతంగా నిర్వహించేందుకు అధికారులు, గ్రామ పంచాయతీ సమన్వయంతో ముందుకు సాగాలని పేర్కొన్నారు.

టేక్రియాల్ శివారులో భారీగా పీడీఎస్ బియ్యం పట్టివేత

డీసీఎంలో తరలిస్తున్న మూడు టన్నుల రేషన్ బియ్యం స్వాధీనం

భవానీపేట్ నుంచి మహారాష్ట్రలోని ధర్మాబాద్‌కు అక్రమ రవాణా

కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు




కామారెడ్డి రూరల్, నవంబర్ 11 (ప్రజాజ్యోతి) ప్రభుత్వం పేదలకు పంపిణీ చేస్తున్న ప్రజా పంపిణీ వ్యవస్థ (పీడీఎస్) బియ్యం అక్రమ రవాణాపై పోలీసులు నిఘా పెట్టి చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా కామారెడ్డి మండల కేంద్రంలోని జాతీయ రహదారిపై టేక్రియాల్ శివారు ప్రాంతంలో డీసీఎంలో తరలిస్తున్న మూడు టన్నుల పీడీఎస్ బియ్యాన్ని దేవునిపల్లి పోలీసులు పట్టుకున్నారు.వివరాల్లోకి వెళితే.. మాచారెడ్డి మండలం భవానీపేట్ నుంచి మహారాష్ట్రలోని ధర్మాబాద్‌కు డీసీఎం వాహనంలో సుమారు మూడు టన్నుల పీడీఎస్ బియ్యాన్ని తరలిస్తున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. దీంతో కామారెడ్డి రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీధర్ గౌడ్ ఆధ్వర్యంలో దేవునిపల్లి ఎస్సై రంజిత్, పోలీసు సిబ్బంది అప్రమత్తమై జాతీయ రహదారిపై టేక్రియాల్ శివారు వద్ద వాహనాన్ని తనిఖీ చేసి బియ్యాన్ని పట్టుకున్నారు.ఈ సందర్భంగా బియ్యాన్ని తరలిస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకుని, అక్రమ రవాణాకు సంబంధించిన వివరాలపై ఆరా తీశారు. ఈ ఘటనపై దేవునిపల్లి పోలీసులు కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించారు.

అక్రమ రవాణాపై పోలీసుల నిఘా

పేదలకు అందాల్సిన రేషన్ బియ్యాన్ని అక్రమంగా ఇతర ప్రాంతాలకు తరలించే వారిపై పోలీసులు ప్రత్యేక నిఘా కొనసాగిస్తున్నారు. ప్రభుత్వ బియ్యం అక్రమ రవాణాకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరిస్తున్నారు. టేక్రియాల్ శివారులో మూడు టన్నుల బియ్యం పట్టుబడటం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.

ఘనంగా జాతీయ విద్యా దినోత్సవ వేడుకలు

ప్రజా జ్యోతి,లింగంపేట్ నవంబర్ 11 లింగంపేట్ మండల కేంద్రంలోని మైనారిటీ గురుకుల పాఠశాలలో మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకుని జాతీయ విద్యా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల సిబ్బంది ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన దేశానికి, విద్యారంగానికి చేసిన సేవలను



గుర్తుచేసుకున్నారు. స్వతంత్ర భారతదేశ తొలి విద్యాశాఖ మంత్రిగా పనిచేసిన మౌలానా అబుల్ కలాం ఆజాద్ విద్యారంగ అభివృద్ధికి విశేష కృషి చేశారని, విద్య ద్వారానే సమాజ అభివృద్ధి సాధ్యమని ఆయన నమ్మారని వక్తలు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సంతోష్, చందర్, లింగం, అయాజ్, జబీన్ సుల్తానా తదితరులు పాల్గొన్నారు.

వైశ్య భవన్ పునర్నిర్మాణానికి భూమి పూజ

ఎల్లారెడ్డి, నవంబర్ -11(ప్రజా జ్యోతి) వైశ్యులంతా ఏకతాటిపై ఉంటూ ఐక్యంగా ఉండాలని ఉమ్మడి నిజాంబాద్ జిల్లా మాజీ వైశ్య సంఘం అధ్యక్షుడు వంగపల్లి నాగభూషణం గుప్త పిలుపునిచ్చారు. బుధవారం ఎల్లారెడ్డి పట్టణంలోని వైశ్య భవన్ పునర్నిర్మాణ పనులకు భూమి పూజ నిర్వహించిన అనంతరం మండల సంఘం అధ్యక్షుడు సిద్ది శ్రీధర్ గుప్తా తో కలిసి మాట్లాడారు. సమాజ సేవలో వైశ్యులంతా ముందుంటారని ఆయన పేర్కొన్నారు. ప్రతి ఒక్కరికి సహాయం చేస్తూ ప్రజలతో మమేకమవుతారని కితాబిచ్చారు. వందల సంవత్సరాల నుంచి వైశ్యులు లేని ఊరు లేదన్నారు. వ్యాపారంలో రాణిస్తూ సమాజ సేవలో కూడా ముందుంటారని ఆయన వివరించారు. మన దేశంలోనే పెద్ద పెద్ద వ్యాపారులంతా వైశ్యులన్నారు.



తమ వ్యాపారాల ద్వారా లక్షలాది మందికి ఉపాధి కల్పిస్తూ ఉద్యోగులను ఒక కుటుంబంలో భావించే వారే వైశ్యులన్నారు. వైశ్యులు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని చెప్పారు. వివాదాలకు దూరంగా ఉండే ఏకైక జాతి వైశ్య కులస్తులు అన్నారు. అన్ని రంగాల్లో రాణిస్తున్న వైశ్యులు రాజకీయాల్లో కొంచెం వెనుకబడ్డారని, రాజకీయాల్లో కూడా రాణించాల్సి ఉందన్నారు. వైశ్యులు రాజకీయాల్లోకి వస్తే ప్రజలకు ఉత్తమ సేవలు అందుతాయని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. స్థానిక వైశ్య భవన్ పునర్నిర్మాణానికి తన వంతుగా ఐదు లక్షల పదహారువేల ఒక వంద 16 రూపాయలు ప్రకటించారు. సంఘ భవన పునర్నిర్మాణానికి ప్రతి ఒక్కరూ చైతన్ ఇవ్వాలని ఆయన కోరారు.సిద్ది శ్రీధర్ గుప్తా మాట్లాడుతూ అందరి సహకారంతో అత్యంత సుందరంగా వైశ్య భవన్ ను నిర్మిస్తామన్నారు. అంతకుముందు భవన పునర్నిర్మాణానికి బ్రాహ్మణోత్తములు కొండంబట్ల రాజు పంతులు భూమి పూజ, నవగ్రహాల పూజా తదితర పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో వైశ్యులు పాల్గొని భూమి పూజ చేపట్టారు.

రాష్ట్రస్థాయి హాకీ పోటీలకు గర్గుల్ జడ్పీహెచ్ఎస్ విద్యార్థినుల ఎంపిక

ఉమ్మడి నిజామాబాద్ జిల్లా స్థాయి ఎంపిక పోటీల్లో ముగ్గురు క్రీడాకారిణులకు చోటు

కామారెడ్డి రూరల్, నవంబర్ 11 (ప్రజాజ్యోతి) రాష్ట్రస్థాయి హాకీ పోటీలకు కామారెడ్డి మండలం గర్గుల్ గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాల విద్యార్థినులు ఎంపికయ్యారు. ఈ నెల 9న గర్గుల్ జడ్పీహెచ్ఎస్ పాఠశాల ఆవరణలో ఎస్‌జీఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉమ్మడి నిజామాబాద్ జిల్లా అండర్-14 బాలికల హాకీ ఎంపిక పోటీల్లో పాఠశాలకు చెందిన శరణ్య, వర్షిత, సోనాక్షి ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. గ్రామీణ ప్రాంతానికి చెందిన విద్యార్థినులు హాకీ క్రీడలో ప్రతిభ చాటి రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం పట్ల గ్రామస్తులు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు వై. ఎల్లయ్య, గ్రామ సర్పంచ్ దివ్య రవితేజ గౌడ్, ఉపసర్పంచ్ ప్రవీణ్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, సీనియర్ హాకీ క్రీడాకారులు, పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ నోముల మధుసూదన్ రెడ్డి, ఉపాధ్యాయులు విద్యార్థినులను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ నెల 13 నుంచి 15 వరకు కామారెడ్డి జిల్లాలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి హాకీ పోటీల్లో ఈ ముగ్గురు క్రీడాకారిణులు పాల్గొననున్నారు. రాష్ట్రస్థాయిలోనూ ప్రతిభ కనబరిచి పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని పలువురు ఆకాంక్షించారు.



న్యాయవాదిగా ప్రమాణస్వీకారం చేసిన తిమ్మాపూర్ తాండ యువకుడు

ఎల్లారెడ్డి, నవంబర్ -11(ప్రజా జ్యోతి కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి మండలం మారుమూల తిమ్మాపూర్ తాండకు చెందిన నేనావత్ విజయ్ తెలంగాణ హైకోర్టులో బుధవారం న్యాయవాదిగా ప్రమాణస్వీకారం చేశారు. బుధవారం హైకోర్టు ప్రాంగణంలో బార్ కౌన్సిల్ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో ఆయన ప్రమాణం చేశారు. నేనావత్ విజయ్ ఉస్మానియా విశ్వవిద్యాలయానికి అనుబంధంగా ఉన్న మార్వాడి శిక్ష సమితి లా కళాశాల, హైదరాబాద్‌లో న్యాయ విద్యను అభ్యసించారు. ఆయన తండ్రి నేనావత్ దేవిసింగ్ హోంగార్డ్ పోలీస్ విధులు నిర్వహిస్తుండగా, తల్లి నేనావత్ లక్ష్మి వ్యవసాయ పనులు చేస్తుంది. సోదరుడు నేనావత్ వికాస్ హైదరాబాద్ లోని ఓ ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాడు. ఈ సందర్భంగా విజయ్ మాట్లాడుతూ...ఎలాంటి అన్యాయానికి తావులేకుండా న్యాయం కోసం పోరాడతానని తెలిపారు. తమ గ్రామ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని, తనను నమ్మి ప్రోత్సహించిన కుటుంబ సభ్యుల నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని పేర్కొన్నారు. న్యాయవాదిగా ప్రమాణ స్వీకారం చేయడంపై తిమ్మాపూర్ తాండ గ్రామ ప్రజలు, బంధువులు, కుటుంబ సభ్యులు, స్నేహితులు హర్షం వ్యక్తం చేశారు. ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.



అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ

తిమ్మక్‌పల్లిలో అంగన్‌వాడీ కేంద్రాలను తనిఖీ చేసిన సూపర్వైజర్ పద్మజ

పిల్లల ఎత్తు, బరువుల నమోదు..

నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని ఆదేశం

సమయపాలన పాటించాలి..

ప్రభుత్వ వస్తువులు తప్పనిసరిగా పిల్లలకు అందించాలి





కామారెడ్డి రూరల్, నవంబర్ 11 (ప్రజాజ్యోతి) చిన్నారుల ఆరోగ్యమే దేశ భవిష్యత్తుకు పునాది అని, బాల్యంలోనే సరైన పోషకాహారం అందించడం ద్వారా ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించవచ్చని అంగన్‌వాడీ సూపర్వైజర్ పద్మజ అన్నారు. కామారెడ్డి మండలం తిమ్మక్‌పల్లి గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాలను ఆమె తనిఖీ చేసి పిల్లలకు అందుతున్న సేవలు, ఆహార నాణ్యత, సిబ్బంది పనితీరును పరిశీలించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ కేంద్రాల్లోని చిన్నారుల ఎత్తు, బరువులను కొలిచి వారి ఆరోగ్య స్థితిని పరిశీలించారు. పిల్లల ఎదుగుదలను ఎప్పటికప్పుడు గమనిస్తూ, వయస్సుకు తగిన ఎత్తు, బరువు ఉండేలా పోషకాహారంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. పిల్లల్లో పోషకాహార లోపాలను ముందుగానే గుర్తించి అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఉదయం 9 గంటలకు ఇంటి నుంచి కేంద్రానికి.. సాయంత్రం 4 గంటలకు తిరిగి ఇంటికి! అంగన్‌వాడీ కేంద్రాలకు పిల్లలు క్రమం తప్పకుండా హాజరయ్యేలా చూడాలని పద్మజ సూచించారు. ప్రతిరోజూ ఉదయం 9 గంటలకు ఆయమ్మలు పిల్లల ఇళ్ల వద్దకు వెళ్లి వారిని అంగన్‌వాడీ కేంద్రాలకు తీసుకురావాలని, సాయంత్రం 4 గంటల వరకు కేంద్రంలో ఉంచి తిరిగి వారి ఇళ్ల వద్ద సురక్షితంగా చేర్చాలని స్పష్టం చేశారు. చిన్నారుల రాకపోకల విషయంలో ప్రత్యేక బాధ్యత తీసుకోవాలని సూచించారు.

మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలి

అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలకు ప్రతిరోజూ ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం తాజా, నాణ్యమైన భోజనం వండి అందించాలని తెలిపారు. పిల్లలకు అందించే ఆహారంలో పరిశుభ్రత, నాణ్యత తప్పనిసరిగా పాటించాలని, పౌష్టికాహారంతోనే చిన్నారుల శారీరక, మానసిక ఎదుగుదల సాధ్యమవుతుందని వివరించారు. అదేవిధంగా ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులకు అందిస్తున్న పౌష్టికాహార వస్తువులు, ఇతర సామగ్రిని అర్హులైన ప్రతి ఒక్కరికీ నిబంధనల ప్రకారం అందించాలని ఆదేశించారు. ప్రభుత్వం అందించే వస్తువులను పిల్లలకు అందించడంలో ఎవరైనా నిర్లక్ష్యం వహించినా, విధుల్లో అలసత్వం ప్రదర్శించినా సంబంధిత సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సమయపాలనతో పాటు బాధ్యతాయుత సేవలు అవసరం అంగన్‌వాడీ సిబ్బంది సమయపాలన పాటిస్తూ విధులకు హాజరుకావాలని, కేంద్రాలను పరిశుభ్రంగా ఉంచాలని, పిల్లలకు ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యాబోధనతో పాటు ఆటపాటల ద్వారా ప్రాథమిక విద్య అందించాలని సూచించారు. చిన్నారుల ఆరోగ్యం, పరిశుభ్రత, పోషణ, భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావివ్వకూడదని తెలిపారు. ప్రభుత్వం అంగన్‌వాడీ వ్యవస్థ ద్వారా గర్భిణులు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్యం, పోషణ కోసం పలు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందని, వాటి ప్రయోజనాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా సిబ్బంది కృషి చేయాలని పద్మజ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు అరుణ, సుజాత, ఆయమ్మలు, విద్యార్థులు పాల్గొన్నారు.

మౌలానా అబుల్ కలాం ఆజాద్ సేవలు చిరస్మరణీయం

విద్యారంగ అభివృద్ధికి ఆయన చేసిన కృషి భావితరాలకు స్ఫూర్తిదాయకం

కామారెడ్డి కలెక్టరేట్‌లో ఘనంగా జాతీయ మైనారిటీ దినోత్సవ వేడుకలు

విద్యకు సమాన అవకాశాలు కల్పించడమే ఆయనకు మనమిచ్చే నిజమైన నివాళి --

ప్రతి ఒక్కరికీ నాణ్యమైన విద్య అందేలా కృషి చేయాలి --

అదనపు కలెక్టర్లు వి. విక్టర్, ఎన్.వై. గిరి



కామారెడ్డి ప్రతినిధి నవంబర్ 11 (ప్రజాజ్యోతి) భారతదేశ స్వాతంత్ర్య పోరాటంలో విశిష్ట పాత్ర పోషించి, స్వతంత్ర భారతదేశ తొలి విద్యాశాఖ మంత్రిగా దేశ విద్యారంగ అభివృద్ధికి బలమైన పునాదులు వేసిన మహనీయుడు మౌలానా అబుల్ కలాం ఆజాద్ సేవలు చిరస్మరణీయమని రెవెన్యూ అదనపు కలెక్టర్ వి. విక్టర్ పేర్కొన్నారు. విద్యావ్యాప్తి, సమాన అవకాశాల కల్పన కోసం ఆయన చేసిన కృషి నేటి తరాలకు మార్గదర్శకమని కొనియాడారు. కామారెడ్డి జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని కలెక్టరేట్‌లో బుధవారం జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మౌలానా అబుల్ కలాం ఆజాద్ 138వ జయంతిని పురస్కరించుకొని జాతీయ మైనారిటీ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రెవెన్యూ అదనపు కలెక్టర్ వి. విక్టర్ తొలుత మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కొబ్బరికాయ కొట్టి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

విద్యారంగానికి ఆజాద్ చేసిన సేవలు మరువలేనివి

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ వి. విక్టర్ మాట్లాడుతూ, మౌలానా అబుల్ కలాం ఆజాద్ కేవలం స్వాతంత్ర్య సమరయోధుడిగానే కాకుండా, విద్యావేత్తగా, దార్శనికుడిగా దేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషించారని అన్నారు. స్వతంత్ర భారతదేశ తొలి విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టి విద్యారంగ అభివృద్ధికి ఎన్నో కీలకమైన చర్యలు చేపట్టారని గుర్తుచేశారు. దేశంలోని ప్రతి ఒక్కరికీ విద్య అందుబాటులో ఉండాలని, కులం, మతం, ప్రాంతం అనే తేడాలు లేకుండా అందరికీ సమాన విద్యా అవకాశాలు కల్పించాలనే ఆయన ఆశయం ఎంతో గొప్పదని తెలిపారు.నేటి సమాజంలో విద్యే అభివృద్ధికి ప్రధాన మార్గమని, ప్రతి ఒక్కరికీ నాణ్యమైన విద్య అందించేందుకు అధికారులు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు సమష్టిగా కృషి చేయాలని సూచించారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ ఆశయాలను ఆచరణలో పెట్టడమే ఆయనకు మనమిచ్చే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. ఆజాద్ ఆశయాలను ఆచరణలో పెట్టాలిస్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎన్.వై. గిరి మాట్లాడుతూ, మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని జాతీయ విద్యా దినోత్సవంగా, జాతీయ మైనారిటీ దినోత్సవంగా నిర్వహించుకోవడం ఆయన దేశానికి అందించిన సేవలను స్మరించుకునే గొప్ప సందర్భమని అన్నారు. విద్య ద్వారానే సమాజంలో చైతన్యం, అభివృద్ధి, సమానత్వం సాధ్యమవుతాయని ఆయన నమ్మారని పేర్కొన్నారు. ఆయన చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని, ప్రభుత్వ అధికారులు, సిబ్బంది ప్రజలకు నిబద్ధతతో, బాధ్యతాయుతంగా సేవలు అందించాలని సూచించారు. అధికారుల ఘన నివాళిఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి డాక్టర్ శశి కుమార్, టీజీఓ కార్యదర్శి సాయిరెడ్డి, ఉర్దూ అధికారి అర్షద్ అలీ, జూనియర్ అసిస్టెంట్లు సాయిలు, సత్యం, డీఈఓలు ఇర్ఫాన్, ఇక్రమ్‌తో పాటు వివిధ శాఖల అధికారులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

రైతు బిడ్డగా పుట్టి.. న్యాయవాదిగా ఎదిగి!

గర్గుల్ గ్రామం నుంచి హైదరాబాద్ న్యాయవృత్తి వరకు మొగుళ్ల పాపాగౌడ్ విజయ ప్రస్థానం

తల్లిదండ్రుల ఆశయాన్ని నెరవేర్చిన తనయుడు.. బాబాయ్ కష్టానికి దక్కిన ప్రతిఫలం

కుమారుడు న్యాయవాది.. కుమార్తె పోలీస్ ఎస్ఐ.. కుటుంబానికి రెండు విజయాలు

గ్రామీణ యువతకు స్ఫూర్తిగా నిలిచిన మొగుళ్ల కుటుంబం

కామారెడ్డి రూరల్, నవంబర్ 11 (ప్రజాజ్యోతి) కష్టానికి ఫలితం ఉంటుంది.. పట్టుదలకు విజయం దాసోహమవుతుంది.. లక్ష్యం పట్ల అంకితభావం ఉంటే పల్లెటూరి నుంచి కూడా ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని నిరూపించారు గర్గుల్ గ్రామానికి చెందిన మొగుళ్ల పాపాగౌడ్. వ్యవసాయ కుటుంబంలో జన్మించి, కుటుంబ సభ్యుల కష్టాలను దగ్గరగా చూస్తూ పెరిగిన ఆయన నేడు హైదరాబాద్‌లో న్యాయవాదిగా ప్రమాణ స్వీకారం చేసి న్యాయవృత్తిలోకి అడుగుపెట్టడం గ్రామంలో ఆనందోత్సాహాలను నింపింది. ఒక సాధారణ రైతు కుటుంబం నుంచి వచ్చిన వ్యక్తి న్యాయవాదిగా ఎదగడం వెనుక ఉన్న కృషి, పట్టుదల, కుటుంబ సభ్యుల త్యాగాలు పలువురికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నాయి.

తల్లిదండ్రుల కలను నిజం చేసిన తనయుడు!

కామారెడ్డి మండలం గర్గుల్ గ్రామానికి చెందిన మొగుళ్ల సాయగౌడ్ కుమారుడైన మొగుళ్ల పాపాగౌడ్ తన జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలనే లక్ష్యంతో విద్యాభ్యాసాన్ని కొనసాగించారు. వ్యవసాయ కుటుంబ నేపథ్యం నుంచి వచ్చిన ఆయనకు జీవితంలో ఎన్నో సవాళ్లు ఎదురైనా వెనుకడుగు వేయలేదు. తనను ఈ స్థాయికి తీసుకురావడానికి తల్లిదండ్రులు పడిన కష్టం, తన భవిష్యత్తు కోసం బాబాయ్ చేసిన సహాయ సహకారాలను ఎప్పటికీ మరిచిపోలేదు. వారి శ్రమ వృథా కాకూడదనే సంకల్పంతో కష్టపడి చదివి న్యాయవాదిగా తన కలను సాకారం చేసుకున్నారు. ఒక కుటుంబం తన బిడ్డ భవిష్యత్తు కోసం ఎన్నో ఆశలు పెట్టుకుంటుంది. ఆ ఆశలను నిజం చేయడానికి ఆ బిడ్డ కూడా అంతే కష్టపడాలి. ఈ విషయాన్ని నిజం చేస్తూ మొగుళ్ల పాపాగౌడ్ తన తల్లిదండ్రులు, బాబాయ్ నమ్మకాన్ని నిలబెట్టుకున్నారు. హైదరాబాద్‌లో న్యాయవాదిగా ప్రమాణ స్వీకారం చేసి వృత్తిలోకి అడుగుపెట్టడం ఆయన జీవితంలోనే కాకుండా కుటుంబ సభ్యుల జీవితాల్లోనూ మరిచిపోలేని ఘట్టంగా నిలిచింది.

కుమారుడు లాయర్.. కుమార్తె పోలీస్ ఎస్ఐ!

మొగుళ్ల కుటుంబంలో మరో విశేషమైన విషయం ఏమిటంటే.. సాయగౌడ్ కుమార్తె సౌజన్య ఇప్పటికే పోలీసు శాఖలో తన ప్రతిభను చాటుకుంటున్నారు. 2018 బ్యాచ్‌కు చెందిన ఆమె ఎస్ఐగా ఎంపికై ప్రస్తుతం హైదరాబాద్‌లోని అంబర్‌పేట పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్నారు. కుమార్తె పోలీసు శాఖలో ఎస్ఐగా ప్రజలకు సేవలందిస్తుండగా, కుమారుడు పాపాగౌడ్ నేడు న్యాయవాదిగా న్యాయరంగంలో అడుగుపెట్టడం విశేషం. ఒకే కుటుంబంలో ఇద్దరు వ్యక్తులు రెండు విభిన్నమైన కీలక రంగాల్లో ఉన్నత స్థానాలను చేరుకోవడం అభినందనీయ విషయం. పోలీసు శాఖలో కుమార్తె, న్యాయవృత్తిలో కుమారుడు తమ బాధ్యతలను నిర్వహించేందుకు సిద్ధమవడం కుటుంబ సభ్యులకు గర్వకారణంగా మారింది. వీరి విజయాలు గ్రామీణ ప్రాంతాల్లోని తల్లిదండ్రులకు తమ పిల్లలను ఉన్నత చదువులు చదివించి మంచి స్థాయికి తీసుకురావాలనే స్ఫూర్తిని కలిగిస్తున్నాయి.





గ్రామానికి గర్వకారణం.. యువతకు స్ఫూర్తిదాయకం!

గర్గుల్ వంటి గ్రామీణ ప్రాంతం నుంచి న్యాయవాదిగా ఎదిగి హైదరాబాద్‌లో వృత్తి జీవితాన్ని ప్రారంభించడం గ్రామ ప్రజలకు గర్వకారణంగా నిలిచింది. ముఖ్యంగా తల్లిదండ్రులు, బాబాయ్ పడిన కష్టాన్ని గుర్తుంచుకొని వారి ఆశయాలను నెరవేర్చడం పాపాగౌడ్ విజయానికి మరింత ప్రత్యేకతను తీసుకొచ్చింది. ఆయన విజయం వెనుక ఉన్న కుటుంబ సభ్యుల సహకారం, పట్టుదల, నిరంతర శ్రమను పలువురు అభినందిస్తున్నారు.

న్యాయవాదిగా కొత్త బాధ్యతలు చేపట్టిన మొగుళ్ల పాపాగౌడ్ భవిష్యత్తులో న్యాయరంగంలో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, ప్రజలకు న్యాయసేవలు అందిస్తూ మంచి పేరు సంపాదించాలని గ్రామస్తులు, బంధువులు, స్నేహితులు ఆకాంక్షిస్తున్నారు. ఒకప్పుడు వ్యవసాయ కుటుంబంలో రైతు బిడ్డగా ప్రారంభమైన జీవితం.. నేడు న్యాయవాదిగా కొత్త మైలురాయిని చేరుకుంది. కుమార్తె పోలీస్ ఎస్ఐగా, కుమారుడు న్యాయవాదిగా ఎదగడం.. మొగుళ్ల కుటుంబ కృషికి నిదర్శనం. గర్గుల్ గ్రామ చరిత్రలో గుర్తుండిపోయే గర్వకారణమైన విజయంగా ఈ ఘట్టం నిలిచిపోనుంది!

ప్రభుత్వ జూనియర్ కళాశాల కు బ్యాంక్ అవగాహన సదస్సు

బాల్కొండ, (ప్రజా జ్యోతి) నవంబర్ 11: ప్రభుత్వ జూనియర్ కళాశాల బాల్కొండ సి ఈ సి విద్యార్థులు బాల్కొండలోని తెలంగాణ గ్రామీణ బ్యాంకు ను సందర్శించడం జరిగినది. బ్యాంకు మేనేజర్ సందీప్ మాట్లాడుతూ బ్యాంకు పైన విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగినది. బ్యాంకు లోన్స్ పర్సనల్ లోన్స్ ఓవర్ డ్రాఫ్ట్ డెబిట్ క్రెడిట్ సైబర్ క్రైమ్ వంటి విషయాల పైన విద్యార్థులకు వివరంగా తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో కామర్స్ అధ్యాపకులు మురళి, మరియు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొనడం జరిగినది.



వి.బి.జి. రామ్ జి పనుల్లో నిర్లక్ష్యం సహించేది లేదు!

నిర్దేశించిన లక్ష్యాలను గడువులోగా పూర్తి చేయాలి

ఇంకుడు గుంతలు, బోరు బావుల రీఛార్జ్, వ్యవసాయ కుంటల నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి

పనులు పూర్తయిన 15 రోజుల్లోనే నిధుల విడుదలకు అవకాశం

అధికారులకు అదనపు కలెక్టర్ ఎన్.వై. గిరి ఆదేశాలు

కామారెడ్డి, ప్రతినిధి నవంబర్ 11 (ప్రజాజ్యోతి) గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, భూగర్భ జలాల సంరక్షణ, వ్యవసాయానికి నీటి భద్రత కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం అమలు చేస్తున్న వి.బి.జి. రామ్ జి (ఉపాధి హామీ) పథకం పనులను వేగవంతం చేసి, నిర్దేశించిన లక్ష్యాలను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని కామారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఎన్.వై. గిరి అధికారులను ఆదేశించారు. పథకం అమలులో ఎలాంటి నిర్లక్ష్యాన్ని సహించేది లేదని, ప్రతి అధికారి తన పరిధిలోని పనుల పురోగతిపై నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని స్పష్టం చేశారు.

వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్రస్థాయి సమీక్ష

బుధవారం రాష్ట్ర గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ దివ్య దేవరాజన్ అన్ని జిల్లాల అదనపు కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి వి.బి.జి. రామ్ జి పనుల పురోగతిపై సమీక్షించారు. కామారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ ఎన్.వై. గిరి కలెక్టరేట్ సమావేశ మందిరం నుంచి ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన పనుల లక్ష్యాలను నిర్ణీత సమయంలో పూర్తి చేసేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ప్రతి గ్రామంలో పనులు ప్రారంభించాలి అనంతరం జిల్లా అధికారులతో అదనపు కలెక్టర్ ఎన్.వై. గిరి మాట్లాడుతూ జిల్లాలో చేపట్టాల్సిన అన్ని పనులను ప్రణాళికాబద్ధంగా ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. ముఖ్యంగా గ్రామాల్లో ఇంటింటికీ ఇంకుడు గుంతల నిర్మాణం, బోరుబావుల రీఛార్జ్ నిర్మాణాలు, వ్యవసాయ కుంటల ఏర్పాటు వంటి పనులకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు. వర్షపు నీటిని వృథా కాకుండా భూమిలోకి ఇంకేలా చేయడం, భూగర్భ జలమట్టాలను పెంపొందించడం, రైతులకు సాగునీటి భద్రత కల్పించడం వంటి లక్ష్యాలతో ఈ పనులను వేగంగా పూర్తి చేయాల్సిన అవసరం ఉందన్నారు.

నిధుల కొరత లేదు.. పనులు ఆపొద్దు!

ఇంకుడు గుంతల నిర్మాణాలకు ప్రభుత్వం వద్ద తగినన్ని నిధులు అందుబాటులో ఉన్నాయని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు. పనులు పూర్తయిన 15 రోజుల్లోగా నిధులు విడుదలయ్యే అవకాశం ఉందని తెలిపారు. కాబట్టి నిధుల కొరత ఉందనే కారణంతో పనులను ఆలస్యం చేయవద్దని, క్షేత్రస్థాయిలో పనుల ప్రారంభానికి అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

ఎంపీడీఓలు, పంచాయతీ కార్యదర్శులకు బాధ్యతలు

ప్రతి ఎంపీడీఓ తమ పరిధిలోని గ్రామాల్లో చేపట్టాల్సిన పనుల లక్ష్యాలను నిరంతరం పర్యవేక్షించాలని, లక్ష్యాల సాధనకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించుకోవాలని సూచించారు. ఎంపీడీఓలు, పంచాయతీ కార్యదర్శులు గ్రామ సర్పంచులతో సమన్వయం చేసుకుంటూ పనులను ప్రారంభించి, నిర్ణీత గడువులోగా పూర్తి చేసేలా బాధ్యత తీసుకోవాలని స్పష్టం చేశారు. గ్రామాల వారీగా పనుల పురోగతిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ ఎక్కడైనా జాప్యం జరిగితే వెంటనే సరిదిద్దాలని సూచించారు.

కూలీల సమీకరణపై ప్రత్యేక దృష్టి

ఉపాధి హామీ పనుల్లో కూలీల భాగస్వామ్యం పెంచేందుకు గ్రామస్థాయిలో విస్తృత అవగాహన కల్పించాలని అదనపు కలెక్టర్ అధికారులకు సూచించారు. గ్రామాల్లో కూలీలకు పథకం ద్వారా కలిగే ప్రయోజనాలను వివరించి, ఎక్కువ మంది పనుల్లో పాల్గొనేలా ప్రోత్సహించాలని తెలిపారు. అధికారులు, ప్రజాప్రతినిధులు పరస్పర సమన్వయంతో పనిచేస్తేనే నిర్దేశించిన లక్ష్యాలను సకాలంలో సాధించగలమని పేర్కొన్నారు.

లక్ష్యాల సాధనలో అలసత్వం వద్దు

ప్రభుత్వం గ్రామీణాభివృద్ధి, నీటి సంరక్షణకు ప్రాధాన్యతనిస్తూ చేపడుతున్న ఈ కార్యక్రమాలను విజయవంతం చేయడంలో ప్రతి శాఖ అధికారి చిత్తశుద్ధితో పనిచేయాలని ఎన్.వై. గిరి పునరుద్ఘాటించారు. గ్రామాల్లో అవసరమైన పనులను గుర్తించి, కూలీలను సమీకరించి, పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. నిర్దేశించిన లక్ష్యాలన్నీ గడువులోగా పూర్తి చేసే దిశగా సంబంధిత అధికారులు సమష్టి బాధ్యతతో పనిచేయాలని స్పష్టం చేశారు.

ఈ సమావేశంలో డీఆర్‌డీఓ దామోదర్ రెడ్డి, జెడ్పీ సీఈఓ చందర్ నాయక్, డీపీఓ మురళి, సంబంధిత జిల్లా అధికారులు, ఎంపీడీఓలు, పంచాయతీ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



ప్రజలకు మేలు జరిగేలా భూముల రీసర్వే చేపట్టాలి

నవంబర్ నెలాఖరులోగా తొలి విడత రీసర్వే పూర్తి చేయాలి
రీసర్వేలో పారదర్శకత, నాణ్యతకు పెద్దపీట..
తప్పులకు తావిస్తే కఠిన చర్యలు
అక్రమాలకు పాల్పడే అధికారులపై సస్పెన్షన్‌తో పాటు క్రిమినల్ కేసులు
జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశాలు





కామారెడ్డి ప్రతినిధి నవంబర్ 11 (ప్రజాజ్యోతి) రాష్ట్రంలో భూముల రీసర్వే ప్రక్రియను ప్రజలకు మేలు జరిగేలా, ఎలాంటి భూ వివాదాలకు తావులేకుండా పకడ్బందీగా, పూర్తి పారదర్శకతతో నిర్వహించాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అధికారులను ఆదేశించారు. రీసర్వేలో నాణ్యతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, కేవలం పనులు వేగంగా పూర్తి చేయాలనే తొందరపాటుతో తప్పులు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టం చేశారు. నవంబర్ నెలాఖరులోగా ప్రతి జిల్లాలో తొలి విడతకు ఎంపిక చేసిన 70 గ్రామాలతో పాటు నక్షా లేని గ్రామాల్లో రీసర్వే ప్రక్రియను పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్దేశించారు.బుధవారం హైదరాబాద్ నుంచి రెవెన్యూ శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్, ఇతర ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో భూముల రీసర్వేపై మంత్రి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కామారెడ్డి జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (ఐడీఓసీ) నుంచి జిల్లా అదనపు కలెక్టర్ విక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎన్.వై. గిరి ఈ సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, భూముల రీసర్వే ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించేందుకు ఇప్పటికే పలుమార్లు సమీక్షా సమావేశాలు నిర్వహించామని తెలిపారు. క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ జిల్లా, మండల స్థాయి అధికారులతో రెవెన్యూ సమస్యలపై చర్చిస్తున్నామని పేర్కొన్నారు. రీసర్వే పనుల వాస్తవ పరిస్థితులను తెలుసుకునేందుకు గ్రౌండ్ రిపోర్టులు సేకరిస్తున్నామని, క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలు, లోపాలను గుర్తించి పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు.

ఎస్ఓపీని పక్కాగా అమలు చేయాలి

భూముల రీసర్వే కోసం రూపొందించిన ప్రామాణిక కార్యాచరణ విధానం (ఎస్ఓపీ)ను అధికారులు తప్పనిసరిగా అమలు చేయాలని మంత్రి సూచించారు. క్షేత్రస్థాయి నివేదికల ఆధారంగా అవసరమైన మార్పులు, సవరణలు చేపట్టాలని తెలిపారు. ఉన్నతాధికారులను సంతృప్తిపరిచే నివేదికలు కాకుండా క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితులను ప్రతిబింబించేలా నివేదికలు ఉండాలని స్పష్టం చేశారు. అవసరమైన చోట క్షేత్రస్థాయి పరిస్థితులకు అనుగుణంగా మార్పులు, సవరణలు చేపట్టాలని తెలిపారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించుకుంటూ ప్రతి భూమికి సంబంధించిన వివరాలను కచ్చితంగా నమోదు చేయాలని ఆదేశించారు. కాకుండా క్షేత్రస్థాయిలో ఉన్న వాస్తవ పరిస్థితులను ప్రతిబింబించేలా నివేదికలు రూపొందించాలని స్పష్టం చేశారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించుకుంటూ అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. మండలాల వారీగా ప్రత్యేక సర్వే బృందాలు రీసర్వే పనులను వేగవంతం చేసేందుకు ప్రతి మండలంలో ప్రత్యేక సర్వే బృందాలను ఏర్పాటు చేయాలని మంత్రి ఆదేశించారు. అందుబాటులో ఉన్న లైసెన్స్‌డ్ సర్వేయర్ల సేవలను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని, అవసరాన్ని బట్టి సర్వే బృందాల సంఖ్యను పెంచాలని సూచించారు. రాబోయే ఏడాదిన్నర కాలంలో రాష్ట్రవ్యాప్తంగా మూడు విడతల్లో భూముల రీసర్వే ప్రక్రియను పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్లు ముందస్తు కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు.
రైతుల సమక్షంలోనే సర్వే నిర్వహించాలిరీసర్వే చేపట్టే గ్రామాల్లో రైతులకు ముందుగానే సమాచారం అందించాలని, స్థానిక రైతుల సమక్షంలోనే సర్వే ప్రక్రియ నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. రైతులకు ముందస్తు నోటీసులు జారీ చేయడంతో పాటు అవసరమైన అవగాహన, కౌన్సెలింగ్ కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. సర్వే నివేదికలపై అభ్యంతరాలు ఎక్కడ సమర్పించాలి, ఎలా సమర్పించాలి, వాటిని ఏ విధంగా పరిష్కరిస్తారనే అంశాలపై ప్రజలకు ముందుగానే వివరించాలని ఆదేశించారు. రీసర్వే పూర్తయిన గ్రామాల్లో సర్వే వివరాలను ప్రజలకు తెలియజేస్తూ దండోరా వేయించాలని, ప్రజల నుంచి అభ్యంతరాలు స్వీకరించేందుకు తగిన అవకాశం కల్పించాలని సూచించారు. వచ్చిన అభ్యంతరాలను ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కరించాలని తెలిపారు. రీసర్వే పూర్తయిన ప్రాంతాల్లో కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలను క్యూఆర్ కోడ్‌తో అందించనున్న నేపథ్యంలో భూముల వివరాలు, రికార్డుల్లో ఎలాంటి తప్పులు లేకుండా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని పేర్కొన్నారు.

అసైన్డ్ భూములపై ప్రత్యేక పరిశీలన

అసైన్డ్ భూములకు సంబంధించిన పట్టాలు అసలైనవా, నకిలీవా అనే అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని మంత్రి ఆదేశించారు. పట్టా పొందిన వ్యక్తులే ప్రస్తుతం భూములను అనుభవిస్తున్నారా లేదా అనే విషయాన్ని నిర్ధారించాలని తెలిపారు. గతంలో ఒకరికి పట్టా ఇచ్చినప్పటికీ ప్రస్తుతం మరొకరు భూమిని అనుభవిస్తున్నట్లయితే, ప్రస్తుత అనుభవదారుడు నిబంధనల ప్రకారం అర్హుడా కాదా అనే అంశాన్ని పరిశీలించాలని సూచించారు. పట్టాలో పేర్కొన్న భూమి విస్తీర్ణానికి, క్షేత్రస్థాయిలో ఉన్న విస్తీర్ణానికి మధ్య తేడాలు ఉన్నాయా అనే విషయాన్ని కూడా సరిచూసుకోవాలని ఆదేశించారు. సాగునీటి చెరువులు, రహదారులు, కుంటలు, ఇతర అభివృద్ధి పనుల కోసం గతంలో భూసేకరణ చేసిన భూములకు సంబంధించిన సర్వే నంబర్లలో ఉన్న సమస్యలను గుర్తించి పరిష్కరించాలని తెలిపారు. రీసర్వే ప్రక్రియలో ఎలాంటి సమస్యలు పెండింగ్‌లో ఉండకుండా అన్ని అంశాలను సమగ్రంగా పరిశీలించాలని అధికారులకు సూచించారు.

అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు

భూముల రీసర్వేలో ఏ అధికారి అయినా అక్రమాలకు, అవకతవకలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హెచ్చరించారు. అలాంటి అధికారులపై సస్పెన్షన్‌తో పాటు క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేశారు. భవిష్యత్తులో ప్రజలకు ఎలాంటి భూ వివాదాలు తలెత్తకుండా, ప్రతి రైతుకు తన భూమికి సంబంధించిన కచ్చితమైన వివరాలు అందేలా రీసర్వే ప్రక్రియను నాణ్యతతో, పారదర్శకంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.
ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఆర్డీఓలు రవీందర్, ప్రభాకర్, తహసీల్దార్లు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామ భద్రతకు బగీర్థిపల్లి ఆదర్శం!



ప్రజల భాగస్వామ్యంతో 10 సీసీ కెమెరాల ఏర్పాటు..
నేరాల నియంత్రణకు ముందడుగు
ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి -- జిల్లా ఎస్పీ పిలుపు

కామారెడ్డి ప్రతినిధి నవంబర్ 11 (ప్రజాజ్యోతి) గ్రామ భద్రతే లక్ష్యంగా బగీర్థిపల్లి గ్రామ ప్రజలు తీసుకున్న నిర్ణయం అందరికీ ఆదర్శంగా నిలుస్తోంది. గ్రామంలో నేరాల నియంత్రణ, అనుమానాస్పద కార్యకలాపాల గుర్తింపు, శాంతిభద్రతల పరిరక్షణ కోసం గ్రామ ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి 10 సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవడం అభినందనీయమని జిల్లా ఎస్పీ ప్రశంసించారు. ప్రతి గ్రామం ఇదే స్ఫూర్తితో ముందుకు వచ్చి సీసీ కెమెరాల ఏర్పాటుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.భిక్కనూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బగీర్థిపల్లి గ్రామంలో ప్రజల భాగస్వామ్యంతో ఏర్పాటు చేసిన 10 సీసీ కెమెరాలను బుధవారం భిక్కనూర్ ఎస్‌హెచ్ఓ అనిల్ కుమార్ ప్రారంభించారు. గ్రామంలోని ప్రధాన కూడళ్లు, ముఖ్యమైన ప్రదేశాలు, రహదారులు, గ్రామంలోకి వచ్చే మరియు బయటకు వెళ్లే మార్గాలను పర్యవేక్షించే విధంగా కెమెరాలను ఏర్పాటు చేశారు.

నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలకం

ప్రస్తుతం సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని పోలీసులు తెలిపారు. గ్రామంలో ఎక్కడైనా అనుమానాస్పద వ్యక్తులు సంచరించినా, ఏదైనా అవాంఛనీయ సంఘటన చోటుచేసుకున్నా కెమెరాల ద్వారా గుర్తించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. నేరాలు జరిగినప్పుడు నిందితులను గుర్తించేందుకు, దర్యాప్తు వేగవంతం చేసేందుకు సీసీ కెమెరాల దృశ్యాలు పోలీసులకు బలమైన ఆధారాలుగా ఉపయోగపడతాయని వివరించారు.

బగీర్థిపల్లి ప్రజలకు జిల్లా ఎస్పీ ప్రత్యేక అభినందనలు

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. గ్రామ ప్రజలు తమ గ్రామ భద్రతను తమ బాధ్యతగా భావించి స్వచ్ఛందంగా సీసీ కెమెరాల ఏర్పాటుకు ముందుకు రావడం ఎంతో సంతోషకరమని అన్నారు. బగీర్థిపల్లి గ్రామ ప్రజల చొరవ, ఐక్యత, సామాజిక బాధ్యత ఇతర గ్రామాలకు స్ఫూర్తిదాయకమని కొనియాడారు. గ్రామ భద్రత కోసం కృషి చేసిన గ్రామ పెద్దలకు, ప్రజలకు పోలీస్ శాఖ తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

ప్రతి గ్రామంలో ప్రజల భాగస్వామ్యంతో సీసీ కెమెరాలు

ఒక్క పోలీస్ శాఖ కృషితోనే నేరాలను పూర్తిస్థాయిలో నియంత్రించడం సాధ్యం కాదని, ప్రజల సహకారం కూడా ఎంతో అవసరమని ఎస్పీ పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో ప్రజలు, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో ముందుకు వచ్చి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. గ్రామాల్లో భద్రతా వ్యవస్థను బలోపేతం చేసుకోవడం ద్వారా నేరాలకు అడ్డుకట్ట వేయడంతో పాటు ప్రజలకు మరింత భద్రత కల్పించవచ్చని తెలిపారు. బగీర్థిపల్లి గ్రామ ప్రజలు చూపిన చొరవతో గ్రామ భద్రతకు ప్రజల భాగస్వామ్యం ఎంత ముఖ్యమో మరోసారి నిరూపితమైంది. ప్రతి గ్రామం ఈ ఆదర్శాన్ని అనుసరిస్తే సురక్షిత గ్రామాల నిర్మాణం సాధ్యమవుతుందని పోలీస్ శాఖ ఆకాంక్షించింది.

భూ రీసర్వేలో తప్పులకు తావివ్వొద్దు!

ప్రజలకు మేలు జరిగేలా పకడ్బందీగా, పారదర్శకంగా సర్వే నిర్వహించాలి
నవంబర్ నెలాఖరులోగా తొలి విడత రీసర్వే లక్ష్యాన్ని పూర్తి చేయాలి
మండలాల వారీగా ప్రత్యేక సర్వే బృందాలు ఏర్పాటు చేయాలి
అవకతవకలకు పాల్పడితే సస్పెన్షన్‌తో పాటు క్రిమినల్ కేసులు
అధికారులకు స్పష్టం చేసిన రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



కామారెడ్డి ప్రతినిధి నవంబర్ 11 (ప్రజాజ్యోతి) రాష్ట్రంలో భూముల రీసర్వే ప్రక్రియను అత్యంత ప్రాధాన్యతతో చేపట్టి, ప్రజలకు సంపూర్ణ ప్రయోజనం చేకూరేలా పకడ్బందీగా, పారదర్శకంగా పూర్తి చేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అధికారులను ఆదేశించారు. భూముల రీసర్వే అనేది కేవలం ప్రభుత్వ రికార్డుల నవీకరణ మాత్రమే కాదని, భవిష్యత్తులో రైతులకు, భూ యజమానులకు ఎలాంటి భూ వివాదాలు తలెత్తకుండా చేసే కీలక ప్రక్రియ అని స్పష్టం చేశారు. ఈ ప్రక్రియలో నాణ్యతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, లక్ష్యాలను చేరుకోవాలనే తొందరపాటుతో తప్పులు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు.
బుధవారం హైదరాబాద్ నుంచి రెవెన్యూ శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్, ఇతర ఉన్నతాధికారులతో కలిసి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్ని జిల్లాల కలెక్టర్లతో భూముల రీసర్వే ప్రక్రియపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షించారు. కామారెడ్డి జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (ఐడీఓసీ) నుంచి జిల్లా అదనపు కలెక్టర్ వి. విక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎన్.వై. గిరితో కలిసి ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.

నవంబర్ నెలాఖరులోగా తొలి విడత పూర్తి చేయాలి

రాష్ట్రవ్యాప్తంగా తొలి విడతలో ఎంపిక చేసిన ప్రతి జిల్లాలోని 70 గ్రామాలతో పాటు నక్షా లేని గ్రామాల్లో కూడా నవంబర్ నెలాఖరులోగా రీసర్వే ప్రక్రియను పూర్తి చేయాలని మంత్రి లక్ష్యాన్ని నిర్దేశించారు. ఇప్పటికే పలుమార్లు రీసర్వేపై సమావేశాలు నిర్వహించామని, ఉమ్మడి జిల్లాల్లో క్షేత్రస్థాయిలో పర్యటించి జిల్లా, మండల స్థాయిలో రెవెన్యూ అంశాలపై సమీక్షలు చేపట్టామని తెలిపారు. రీసర్వే పనుల పురోగతి, క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలు, లోపాలు, వాటి పరిష్కార మార్గాలపై సమగ్రంగా పరిశీలిస్తున్నామని పేర్కొన్నారు.

ఎస్ఓపీ ప్రకారం పక్కాగా సర్వే

భూముల రీసర్వే కోసం రూపొందించిన ప్రామాణిక కార్యాచరణ విధానం (ఎస్ఓపీ)ను అధికారులు తప్పనిసరిగా అమలు చేయాలని మంత్రి సూచించారు. ఉన్నతాధికారులను సంతృప్తిపరిచే నివేదికలకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితులను ప్రతిబింబించేలా నివేదికలు ఉండాలని స్పష్టం చేశారు. అవసరమైన చోట క్షేత్రస్థాయి పరిస్థితులకు అనుగుణంగా మార్పులు, సవరణలు చేపట్టాలని తెలిపారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించుకుంటూ ప్రతి భూమికి సంబంధించిన వివరాలను కచ్చితంగా నమోదు చేయాలని ఆదేశించారు.
మండలాల వారీగా ప్రత్యేక సర్వే బృందాలు
రీసర్వే పనులను వేగవంతం చేసేందుకు ప్రతి మండలంలో ప్రత్యేక సర్వే బృందాలను ఏర్పాటు చేయాలని మంత్రి ఆదేశించారు. అందుబాటులో ఉన్న లైసెన్స్‌డ్ సర్వేయర్ల సేవలను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని, అవసరాన్ని బట్టి సర్వే బృందాల సంఖ్యను పెంచాలని సూచించారు. రాబోయే ఏడాదిన్నర కాలంలో రాష్ట్రవ్యాప్తంగా మూడు విడతల్లో భూముల రీసర్వే ప్రక్రియను పూర్తి చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు. ఇందుకు అనుగుణంగా జిల్లా కలెక్టర్లు ముందస్తు ప్రణాళికలు రూపొందించుకుని కార్యాచరణ చేపట్టాలని సూచించారు.
రైతుల సమక్షంలోనే సర్వే.. ముందస్తు నోటీసులు తప్పనిసరి
రీసర్వే చేపట్టే గ్రామాల్లో రైతులకు ముందుగానే సమాచారం అందించాలని, సంబంధిత భూ యజమానులకు నోటీసులు జారీ చేయాలని మంత్రి స్పష్టం చేశారు. స్థానిక రైతుల సమక్షంలోనే సర్వే నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సర్వే ప్రక్రియపై రైతులకు అవసరమైన అవగాహన, కౌన్సెలింగ్ కల్పించాలని తెలిపారు. సర్వే నివేదికలపై అభ్యంతరాలు ఉంటే ఎక్కడ సమర్పించాలి? ఏ విధంగా సమర్పించాలి? వాటిని అధికారులు ఎలా పరిష్కరిస్తారు? అనే అంశాలను ప్రజలకు ముందుగానే వివరించాలని సూచించారు.
రీసర్వే పూర్తయిన గ్రామాల్లో సర్వే వివరాలను ప్రజలకు తెలియజేస్తూ దండోరా వేయించాలని, ప్రజల నుంచి అభ్యంతరాలు స్వీకరించేందుకు తగిన అవకాశం కల్పించాలని తెలిపారు. వచ్చిన అభ్యంతరాలను పెండింగ్‌లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కరించాలని అధికారులకు సూచించారు.

క్యూఆర్ కోడ్‌తో కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలు

రీసర్వే పూర్తయిన ప్రాంతాల్లో కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలను క్యూఆర్ కోడ్‌తో అందించనున్నట్లు మంత్రి వెల్లడించారు. ఈ నేపథ్యంలో భూముల సర్వే వివరాలు, రెవెన్యూ రికార్డుల్లో ఎలాంటి పొరపాట్లకు అవకాశం లేకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలని అధికారులను ఆదేశించారు. భూమి విస్తీర్ణం, సర్వే నంబర్లు, యాజమాన్య వివరాలు క్షేత్రస్థాయిలో పరిశీలించి రికార్డుల్లో కచ్చితత్వం ఉండేలా చూడాలని పేర్కొన్నారు.

అసైన్డ్ భూములపై ప్రత్యేక నిఘా

అసైన్డ్ భూములకు సంబంధించిన పట్టాలు అసలైనవా? నకిలీవా? అనే అంశాలను క్షుణ్ణంగా పరిశీలించాలని మంత్రి ఆదేశించారు. గతంలో పట్టా పొందిన వ్యక్తులే ప్రస్తుతం భూములను అనుభవిస్తున్నారా? లేక ఇతరుల ఆధీనంలో ఉన్నాయా? అనే విషయాలను నిర్ధారించాలని తెలిపారు. ఒకరికి పట్టా ఇచ్చిన భూమిని ప్రస్తుతం మరొకరు అనుభవిస్తున్నట్లయితే, ప్రస్తుత అనుభవదారుడు నిబంధనల ప్రకారం అర్హుడా? కాదా? అనే అంశాన్ని పరిశీలించాలని సూచించారు. పట్టాలో పేర్కొన్న భూమి విస్తీర్ణానికి, క్షేత్రస్థాయిలో ఉన్న విస్తీర్ణానికి మధ్య తేడాలు ఉంటే వాటిని గుర్తించి సరిచేయాలని తెలిపారు.
చెరువులు, రహదారుల భూసేకరణ సమస్యల పరిష్కారం
సాగునీటి చెరువులు, రహదారులు, కుంటలు, ఇతర అభివృద్ధి పనుల కోసం గతంలో భూసేకరణ చేసిన భూములకు సంబంధించిన సర్వే నంబర్లలో ఉన్న సమస్యలను గుర్తించి పరిష్కరించాలని మంత్రి సూచించారు. రీసర్వే సమయంలో ఏ ఒక్క అంశం కూడా నిర్లక్ష్యానికి గురికాకుండా అన్ని రకాల భూ రికార్డులను సమగ్రంగా పరిశీలించాలని ఆదేశించారు.

అక్రమాలకు పాల్పడితే క్రిమినల్ కేసులు తప్పవు

భూముల రీసర్వే ప్రక్రియలో ఏ అధికారి అయినా అక్రమాలకు, అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తీవ్రంగా హెచ్చరించారు. బాధ్యులైన అధికారులను సస్పెండ్ చేయడంతో పాటు క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేశారు. ప్రజల భూములకు సంబంధించిన వ్యవహారం కావడంతో అధికారులు పూర్తి బాధ్యత, చిత్తశుద్ధి, నిబద్ధతతో పనిచేయాలని సూచించారు.
రీసర్వే ద్వారా భూ రికార్డుల్లో పారదర్శకత తీసుకురావడంతో పాటు రైతులకు భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు, భూ వివాదాలు తలెత్తకుండా చూడటమే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. అందువల్ల అధికారులు క్షేత్రస్థాయిలో ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించి, నాణ్యతతో కూడిన రీసర్వే ప్రక్రియను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఆర్డీఓలు రవీందర్, ప్రభాకర్, తహసీల్దార్లు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామ అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత.. పెండింగ్ పనులు త్వరగా పూర్తి చేయాలి



ఇందల్వాయి (ప్రజా జ్యోతి) నవంబర్. 11 ఇందల్వాయి: మండలంలోని తిరుమన్‌పల్లి గ్రామపంచాయతీలో ఈరోజు గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా గతంలో గ్రామసభలో చేసిన తీర్మానాలపై ప్రత్యేక దృష్టి సారించి, పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని చర్చించారు.వివి జి రామ్ జీ పథకం ద్వారా తిరుమన్‌పల్లి గ్రామానికి పాఠశాలలో అదనపు గదుల నిర్మాణం కోసం రూ.75 లక్షలు మంజూరు చేయించినందుకు రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డికి గ్రామ సర్పంచ్, మండల అధ్యక్షుడు చింతల కిషన్ కృతజ్ఞతలు తెలిపారు. గ్రామంలో మిగిలిపోయిన సీసీ రోడ్ల నిర్మాణంతో పాటు గతంలో తీర్మానించిన పనులను కూడా త్వరలోనే పూర్తి చేయాలని కోరారు.రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి ఆదేశాల మేరకు నిర్మించిన ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించుకున్న ప్రతి ఇంటి వద్ద ఇంకుడు గుంత తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలని సర్పంచ్ సూచించారు. గ్రామంలోని ప్రతి వార్డులో ఉన్న సమస్యలను వార్డు సభ్యులు పాలకవర్గం దృష్టికి తీసుకురావాలని, వాటి పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని తెలిపారు.గ్రామంలో తాగునీటి కొరత లేకుండా ప్రతి ఇంటికీ మంచినీరు అందించడమే లక్ష్యమని పేర్కొన్నారు. బొట్టు బొట్టు ఒడిసి పట్టండి అనే నినాదంతో ప్రతి ఇంటి వద్ద ఉన్న నల్లాలను సరిచేసుకోవాలని, నీటిని వృథా చేయకుండా పొదుపుగా వినియోగించాలని సూచించారు. ఏ వీధిలో వీధిదీపాలు పనిచేయకపోయినా, లైట్లు లేకపోయినా సంబంధిత వార్డు సభ్యులు బాధ్యత తీసుకొని సమస్యను పరిష్కరించాలని అన్నారు.అలాగే గ్రామానికి 33/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ ఏర్పాటు చేయించేందుకు కృషి చేయడంతో పాటు, గ్రామానికి అవసరమైన అన్ని మౌలిక వసతులను సమకూర్చేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామని సర్పంచ్ చింతల కిషన్ తెలిపారు.ఈ కార్యక్రమంలో వి డి సి సభ్యులు ఉప సర్పంచ్ వార్డ్ మెంబర్లు పంచాయతీ సెక్రటరీ కారోబార్ తదితరులు పాల్గొన్నారు



నిర్మల్ రైతు గర్జన సభలో కేటీఆర్ తో కలిసి పాల్గొన్న జీవన్ రెడ్డి

కేటీఆర్ కు ఆర్మూర్ లో బీఆర్ఎస్ శ్రేణుల ఘన స్వాగతం

ఆర్మూర్,(ప్రజా జ్యోతి) నవంబర్ 11:నిర్మల్ లో తలపెట్టిన రైతు గర్జన సభలో పాల్గొనేందుకు బీఆర్ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు, ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి బుధవారం బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తో కలిసి హైదరాబాద్ నుంచి బయలుదేరి వెళ్లారు.నిర్మల్ రైతు గర్జన సభకు వెళ్ళుతూ మార్గమధ్యంలో గల ఆర్మూర్ పట్టణానికి చేరుకున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు ఆర్మూర్ బైపాస్ రోడ్డు వద్ద బీఆర్ఎస్ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. ఆర్మూర్ నియోజకవర్గం నలుమూలలతో పాటు పట్టణం నుంచి పెద్ద ఎత్తున కదిలిన బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు జీవన్ రెడ్డి పిలుపు మేరకు ఆర్మూర్ బైపాస్ రోడ్డు వద్దకు చేరుకున్నారు.కాసేపటికే కేటీఆర్ వాహనశ్రేణి ఆర్మూర్ బైపాస్ రోడ్డు వద్దకు రాగానే కేటీఆర్ నాయకత్వం వర్ధిల్లాలి, వచ్చేది కేసీఆర్ రాజ్యమే అని దిక్కులు పిక్కటిల్లేలా నినదించారు.గులాబీ సైన్యం కోలాహలం మధ్య కేటీఆర్ తన కారు దిగి పార్టీ నేతలు,కార్యకర్తలను ఆప్యాయంగా పలకరించారు.ఆర్మూర్ నియోజకవర్గం నలుమూలల నుంచి వచ్చిన నాయకులు పూలమాలలు, బొకేలు అందజేసి ఘన స్వాగతం పలికారు. జీవన్ రెడ్డి తో పాటు పలువురు నాయకులు కేటీఆర్ ను శాలువాలతో సత్కరించారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి పలువురు గులాబీ నేతలను, కార్యకర్తలను కేటీఆర్ కు పరిచయం చేశారు. కేటీఆర్ తో సెల్ఫీలు దిగేందుకు పార్టీ నేతలు ఎగబడ్డారు.



అనంతరం కేటీఆర్ జీవన్ రెడ్డి తో కలిసి పార్టీ నాయకులు, శ్రేణులకు అభివాదం చేస్తూ ఆర్మూర్ బైపాస్ రోడ్డు వద్ద నుంచి బయలుదేరి నిర్మల్ వెళ్లారు.

ఆర్మూర్ డివిజన్ పోలీస్ అధికారులతో నేరాల నియంత్రణ కోసం సమీక్ష సమావేశం నిర్వహించిన పోలీస్ కమిషనర్

నవంబర్ 25 నుండి 28 వరకు జిల్లా లో జరుగబోయే రాష్ట్ర స్థాయి క్రీడలను విజయవంతంగా నిర్వహించాలని

డ్రగ్స్ మరియు సైబర్ నేరాల నియంత్రణ కోసం పటిష్టమైన చర్యలు

రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక దృష్టి ప్రజలలో రోడ్డు భద్రతా నిబంధనలపై అవగాహన కల్పించాలి

పాత నేరస్థులపై నిఘా పటిష్టము చేయాలి

చట్ట వ్యతిరేక కార్యకలాపాల పై నిర్విరమంగా దాడులు నిర్వహణ , అవసరం అయితే పి.డి యాక్ట్ నమోదు

డయల్ 112 గురించి ముమ్మరంగా ప్రచారం చేయాలి

ఆర్మూర్, (ప్రజా జ్యోతి) నవంబర్ 11 : నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ఆర్మూర్ డివిజన్ పరిధిలో పెండింగ్‌లో ఉన్న కేసుల పురోగతి పై నిజామాబాదు పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య, ఐ.పి.యస్., సమగ్ర సమీక్ష సమావేశం ఆర్మూర్ పోలీస్ స్టేషన్ యందు నిర్వహించగా ఆర్మూర్ డివిజన్ ఏ.సి.పీ , సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు , ఎస్.హెచ్. ఓ లు , ఎస్సైలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ గారు మాట్లాడుతూ

తెలంగాణ రాష్ట్ర స్థాయి క్రీడలు ముగింపు కార్యక్రమము నిజామాబాదు పోలీస్ కమీషనరేట్ పరిధిలో నవంబర్ 25 నుండి 28 వరకు నిర్వహిస్తున్న నేపథ్యంలో వివిధ జిల్లాల నుంచి వస్తున్నటువంటి క్రీడాకారులకు మరియు ముఖ్య అతిథులకు ఎక్కడ ఎలాంటి లోటు పాటు లేకుండా అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని , క్రీడలను విజయవంతంగా నిర్వహించాలని తెలియజేశారు.రాష్ట్ర డిజిపి సార్ ఆదేశాల మేరకు డ్రగ్స్ మరియు గంజాయి నిర్మూలన కోసం ప్రత్యేక దాడులు కొనసాగించాలని , అక్రమ రవాణాలో పాల్గొనే వారిపై పీడీ యాక్ట్ వంటి కఠిన చట్టాల కింద చర్యలు తీసుకోవాలని కమిషనర్ పేర్కొన్నారు.సైబర్ నేరాలపై ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని , ఆన్‌లైన్ మోసాలకు గురైన బాధితులకు వెంటనే స్పందించి సహాయం అందించాలని తెలిపారు. సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు , రెచ్చగొట్టే పోస్టులపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.ఆర్మూర్ డివిజన్ పరిధిలో నమోదైన వివిధ రకాల కేసులపై సమగ్ర సమీక్ష నిర్వహించారు. ముఖ్యంగా హత్య , హత్యాయత్నం , చోరీలు , మహిళలపై నేరాలు , సైబర్ మోసాలు , డ్రగ్స్ మరియు గంజాయి అక్రమ రవాణా , పేకాట , గుట్కా అక్రమ వ్యాపారం వంటి కేసులపై ప్రత్యేకంగా చర్చించారు. పెండింగ్‌లో ఉన్న కేసులను వేగవంతంగా పూర్తి చేసి బాధితులకు త్వరిత న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

అలాగే నేరస్తుల కదలికలపై నిరంతర నిఘా ఉంచాలని , రౌడీషీటర్లు , పాత నేరస్తులు , బెయిల్‌పై విడుదలైన వారిపై ప్రత్యేక పర్యవేక్షణ కొనసాగించాలని సూచించారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో రాత్రి పహారా వ్యవస్థను మరింత బలోపేతం చేసి , అనుమానాస్పద వ్యక్తులు మరియు వాహనాల తనిఖీలను కట్టుదిట్టంగా నిర్వహించాలని తెలిపారు.

మహిళల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని , షీ టీమ్స్ , ఈగల్ టీమ్స్ , చీతా ఫోర్స్ వంటి ప్రత్యేక బృందాలు మరింత సమర్థవంతంగాపనిచేయాలని ఆదేశించారు.

విద్యాసంస్థలు,బస్టాండ్లు , రైల్వే స్టేషన్లు మరియు జనసంచారం ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో పర్యవేక్షణ పెంచాలని సూచించారు.అలాగే పేకాట,గుట్కా , ఇసుక మరియు ఇతర అక్రమ వ్యాపారాలపై నిరంతర దాడులు నిర్వహించాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్లలో ప్రజలకు స్నేహపూర్వక వాతావరణం కల్పించాలని , ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని సూచించారు. రిసెప్షన్ నిర్వహణ , రికార్డుల నిర్వహణ , స్టేషన్ పరిశుభ్రత మరియు సిబ్బంది క్రమశిక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు.సీసీ కెమెరాల వినియోగాన్ని మరింత విస్తరించి,నేరాల నియంత్రణలో సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా ఉపయోగించాలని అధికారులకు సూచించారు.చివరిగా శాంతిభద్రతల పరిరక్షణలో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోమని , ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టే విధంగా ప్రతి పోలీస్ అధికారి బాధ్యతాయుతంగా పనిచేయాలని పోలీస్ కమిషనర్ సూచించారు.ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకొని , రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక దృష్టి



పెట్టాలని ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న ప్రాంతాలలో బ్లాక్ స్పాట్లను గుర్తించి , సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. హైవే రోడ్డులను కలుపుతూ ఉండేటటువంటి లింకు రోడ్లకు స్పీడ్ బ్రేకర్లు వేయించడం , రోడ్డుకు అడ్డుగా ఉన్న పొదలను తొలగించే విధముగా చూడాలని అన్నారు. రోడ్డు ఇంజనీరింగ్ లోపాలు ఉన్నట్లయితే నేషనల్ హైవే మరియు స్టేట్ హైవే అథారిటీ ఇతర సంబంధిత అధికారులతో సమన్వయంతో ప్రమాదాల నివారణకు కృషి చేయాలని సూచించారు. అలాగే రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రతి రోజు మీ పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ లు నిర్వహించాలని , ఓవర్ స్పీడ్ , త్రిబుల్ డ్రైవింగ్ , మైనర్లు వాహనాలు నడుపుట లాంటి వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టి స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజలలో రోడ్డు భద్రత నిబంధనల గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలియజేశారు.

డయల్ 112 గురించి ప్రజల వద్దకు చేరే విధంగా అనుక్షణం కృషి చేయాలి.

జిల్లా లో బందోబస్తు ఏర్పాట్లను పటిష్టంగా నిర్వహించాలని , వాహనాల తనిఖీలు 24/7 తనిఖీలు చేయాలని , వాహనాల తనిఖీలు సమయంలో సిబ్బంది అలసత్వం పనికిరాదని తెలిపారు.ఈ సందర్భంగా ఆర్మూర్ ఏ.సి.పి వెంకటేశ్వర్ రెడ్డి , సి.సి.ఆర్.బి ఎ.సి.పి గురునాయుడు, సి.సి.ఆర్.బి ఇన్స్పెక్టర్, ఆర్. అంజయ్య , స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీ మల్లేశ్ , సీ.ఐ లు మరియు ఎస్సైలు మరియు ఎస్.ఐ లు , ఐటి కోర్ సిబ్బంది తదితరులు పాల్గొనడం జరిగింది.

అయిలాపూర్ సొసైటీ చైర్మన్ మీసాల సుదర్శన్‌పై ఆరోపణలు అవాస్తవం

రెండోసారి చైర్మన్ కాకూడదనే ఉద్దేశంతో కొందరి కుట్ర

సొసైటీ కార్యాలయం ముందు విలేకరుల సమావేశం నిర్వహించిన రైతుల

ఆర్మూర్, (ప్రజా జ్యోతి) నవంబర్ 11: నందిపేట్ మండలం అయిలాపూర్ సొసైటీ చైర్మన్ మీసాల సుదర్శన్‌పై సోషల్ మీడియాలో వస్తున్న ఆరోపణలను రైతులు తీవ్రంగా ఖండించారు.ఈ మేరకు సొసైటీ కార్యాలయం ముందు రైతులు విలేకరుల సమావేశం నిర్వహించి చైర్మన్‌కు మద్దతుగా మాట్లాడారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ.. మీసాల సుదర్శన్ రెండోసారి సొసైటీ చైర్మన్ కాకూడదనే ఉద్దేశంతో కొందరు వ్యక్తులు కావాలనే సోషల్ మీడియాలో అసత్య ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. సుదర్శన్ గతంలో పలు పదవులు చేపట్టినప్పటికీ ఆయనపై ఎలాంటి అవినీతి ఆరోపణలు లేకుండా రైతుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేశారని తెలిపారు. వరి ధాన్యం కొనుగోలు సమయంలో రైస్ మిల్లర్లతో మాట్లాడి రైతులకు ఇబ్బందులు కలగకుండా చొరవ తీసుకున్నారని పేర్కొన్నారు.

రూ.1.26 కోట్లతో 2 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో నూతన గోదాం నిర్మాణం....

మీసాల సుదర్శన్ చైర్మన్‌గా ఉన్న సమయంలోనే సొసైటీ అభివృద్ధిలో భాగంగా రూ.1 కోటి 26 లక్షల వ్యయంతో 2 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం కలిగిన నూతన గోదాం నిర్మాణాన్ని చేపట్టి పూర్తి చేయించారని రైతులు తెలిపారు. మీసాల సుదర్శన్ చైర్మన్‌గా ఎన్నికైన తర్వాత నూతనంగా గోదాము ను నిర్మించడం జరిగిందని స్పష్టం చేశారు. ప్రస్తుతం ఈ గోదాం ద్వారా సొసైటీకి నెలకు సుమారు రూ.లక్ష అద్దె ఆదాయం వచ్చేలా చర్యలు తీసుకున్నారని, తద్వారా సొసైటీకి శాశ్వత ఆదాయ వనరు ఏర్పడిందని రైతులు వివరించారు.



రైతుల కోసం ఐదు ఎకరాల స్థలం సిద్ధం

గ్రామాల్లో వరి ధాన్యం ఆరబెట్టుకోవడానికి స్థలం లేక రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గుర్తించి గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులతో చర్చించి ఐదు ఎకరాల స్థలాన్ని చదును చేయించి రైతులకు అందుబాటులోకి తీసుకువచ్చారని తెలిపారు. సొసైటీ అభివృద్ధికి, రైతుల సంక్షేమానికి అనేక కార్యక్రమాలు చేపట్టిన మీసాల సుదర్శన్‌పై వ్యక్తిగత స్వార్థ ప్రయోజనాల కోసం తప్పుడు ఆరోపణలు చేయడం సరికాదని రైతులు అన్నారు. వాస్తవాలు తెలుసుకోకుండా సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు చేయవద్దని, సొసైటీ అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని రైతులు ఆలోచించాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో రాజు, వెంకటేష్, సంతోష్, భిక్షపతి, నగేష్, అనిల్, గంగాధర్, బోజన్న, సురేష్ రైతులు పాల్గొన్నారు

నేడు ఇందల్వాయిలో బీజేపీ కార్యకర్తల సమావేశం





ఇందల్వాయి (ప్రజా జ్యోతి) నవంబర్. 11 ఇందల్వాయి: మండల కేంద్రంలో రేపు మధ్యాహ్నం 3 గంటలకు బీజేపీ కార్యకర్తల సమావేశం నిర్వహించనున్నట్లు మండల అధ్యక్షుడు జి. శ్రీనివాస్ తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు కులాచారి దినేష్ హాజరుకానున్నట్లు పేర్కొన్నారు.ఈ సందర్భంగా బూత్ స్థాయి సమావేశాల నిర్వహణతో పాటు మండలంలో నెలకొన్న పలు సమస్యలపై చర్చించనున్నట్లు శ్రీనివాస్ తెలిపారు. అదేవిధంగా కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం ఇందల్వాయి మండలానికి రూ.3.75 కోట్ల నిధులు మంజూరు చేసిన నేపథ్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి కృతజ్ఞతలు తెలిపేందుకు ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసినట్లు వివరించారు. కావున మండలంలోని బీజేపీ నాయకులు, కార్యకర్తలు ప్రతి ఒక్కరూ రేపు మధ్యాహ్నం 3 గంటలకు జరిగే సమావేశానికి హాజరై విజయవంతం చేయాలని మండల అధ్యక్షుడు జి. శ్రీనివాస్ కోరారు.

ఆదర్శ పాఠశాలను ఆకస్మికంగా సందర్శించిన అడిషనల్ డైరెక్టర్ శ్రీనివాస్ చారి.



బాల్కొండ, (ప్రజా జ్యోతి) నవంబర్ 11 : బాల్కొండ మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల మరియు కళాశాలను తెలంగాణ రాష్ట్ర ఆదర్శ పాఠశాలల అదనపు సంచాలకులు శ్రీనివాస్ చారి సందర్శించారు సందర్శించారు.పాఠశాలలో గల ల్యాబ్ లను తరగతి గదులను, విద్యార్థినుల వసతి గృహాన్ని తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. పాఠశాలకు మంజూరైన యంగ్ ఇండియా ఎక్సలెన్స్ ఐఐటీ, జేఈఈ, నీట్ తరగతులను ఆయన ప్రారంభించారు. 10వ తరగతి విద్యార్థులను వివిధ సబ్జెక్టులలో ప్రశ్నలు అడిగి విద్యార్థుల నుండి సమాధానాలు రాబెట్టారు. విద్యార్థులు లక్ష్య నిర్దేశాన్ని ఏర్పరచుకొని కష్టపడి చదివి విద్యార్థులకు పాఠశాలకు మంచి పేరు తేవాలన్నారు. అలాగే పాఠశాల ఉపాధ్యాయులతో సమావేశాన్ని ఏర్పాటు చేసి ఉపాధ్యాయులు పదవ తరగతిలో మరియు ఇంటర్మీడియట్లో మంచి ఫలితాలు తీసుకురావాలని అందుకు ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వెళ్లాలని సూచించారు. ప్రభుత్వం ఇచ్చే అభ్యాస దీపికలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. పాఠశాలలో విద్యార్థుల కోసం వాటర్ ట్యాంకును అడిషనల్ డైరెక్టర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ ప్రసాద్ మరియు ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

ముగిసిన 36వ సబ్ జూనియర్ బాలుర కబడ్డీ శిక్షణ శిబిరం



ముప్కాల్, ప్రజాజ్యోతి నవంబర్ 11 ముప్కాల్ మండల కేంద్రంలోని భూదేవ్ ఇండోర్ స్టేడియంలో ఈ నెల 6వ తేదీ నుంచి నిర్వహిస్తున్న 36వ సబ్ జూనియర్ బాలుర కబడ్డీ శిక్షణ శిబిరం నేటితో విజయవంతంగా ముగిసింది. ఈ శిబిరంలో క్రీడాకారులకు కబడ్డీలో మెళకువలు, ఆటతీరులో నైపుణ్యం, శారీరక దృఢత్వం, క్రమశిక్షణ తదితర అంశాలపై శిక్షణ అందించారు.శిబిరం ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర మార్క్‌ఫెడ్ చైర్మన్ మరా గంగారెడ్డి, అంకాపూర్ సర్పంచ్ దేవేందర్ గారు హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కె. గంగాధర్ రెడ్డి, ముప్కాల్ సర్పంచ్ కొమ్ముల సాయవ్వ, మాజీ సర్పంచులు ముస్కు భూమేశ్వర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రాజకుమార్ పీడీ,మోతె గంగారెడ్డి,సిర్నాపల్లి రాజకుమార్ పీడీ, సీనియర్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా క్రీడాకారులను ఉద్దేశించి ప్రముఖులు మాట్లాడుతూ, క్రీడల్లో రాణించేందుకు నిరంతర సాధన, క్రమశిక్షణ, పట్టుదల ఎంతో అవసరమని పేర్కొన్నారు. ఇలాంటి శిక్షణ శిబిరాలు యువ క్రీడాకారుల్లో ప్రతిభను వెలికితీయడానికి ఎంతగానో దోహదపడతాయని తెలిపారు.

మెడికవర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో హెల్త్ క్యాంప్ నిర్వహణ



సిరికొండ, ప్రజా జ్యోతి సిరికొండ మండల కేంద్రంలోని పెద్దవాల్గోట్ గ్రామంలో నిజామా బాద్ కు చెందిన మెడికవర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో హెల్త్ క్యాంప్ నిర్వహించారు ఈ కార్యక్రమంలో వివిధ రకాల టెస్టులు నిర్వహించి మందులు ఉచితంగా అందించారుఅందజేశారు ఈ కార్యక్రమానికి సర్పంచ్ వనిత నర్సింగ్, ఉప సర్పంచ్ రాము, ఆధ్వర్యంలో నిర్వహించారు గ్రామపంచాయతీ సెక్రెటరీ రాజు డాక్టర్లు మోహన్, రాజు, సునీత, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

రష్యాలో చిక్కుకున్న మరియా తాండాకు చెందిన మెగావత్ ప్రకాష్ కుటుంబానికి ఎమ్మెల్యే భూపతి రెడ్డి భరోసా

బాధిత కుటుంబానికి రూ.20వేల ఆర్థిక సాయం అందజేత

యుద్ధభూమిలో చిక్కుకున్న వారిని స్వదేశానికి రప్పించేందుకు ప్రత్యేక చర్యలు

రష్యాలోని భారత రాయబార కార్యాలయానికి ఇప్పటికే లేఖ

బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని ఎమ్మెల్యే హామీ

నిజామాబాదు రూరల్, సిరికొండ, ప్రజా జ్యోతి రష్యా ఆర్మీలో చిక్కుకుని ప్రస్తుతం రష్యా ఆక్రమిత ఉక్రెయిన్ ప్రాంతంలోని యుద్ధభూమిలో ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని జీవిస్తున్న ధర్పల్లి మండలం మరియా తండా గ్రామానికి చెందిన మెగావత్ ప్రకాష్‌లిను స్వదేశానికి రప్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటోందని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి తెలిపారు.ఈ నేపథ్యంలో బుధవారం ధర్పల్లి మండలం పెద్ద మరియా తండా గ్రామానికి చెందిన మెగావత్ ప్రకాష్ కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే భూపతి రెడ్డి పరామర్శించి వారి పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని, ప్రకాష్ ను సురక్షితంగా స్వదేశానికి తీసుకువచ్చేందుకు ప్రభుత్వం తరఫున అన్ని ప్రయత్నాలు చేస్తున్నామని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి రూ. 20వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఇటీవల రష్యా ఆర్మీలో చేరి యుద్ధ పరిస్థితుల్లో చిక్కుకున్న వారిలో నిజామాబాద్ రూరల్ నియోజకవర్గానికి చెందిన ముగ్గురు బాన్సువాడ కు చెందిన మరొకరు ఉన్నారని తెలిపారు.

వారిలో ధర్పల్లి మండలం మరియా తండా గ్రామానికి చెందిన ప్రకాష్ తో పాటు జక్రాన్‌పల్లి మండలం మునిపల్లి పరిధిలోని నల్లగుట్ట తండాకు చెందిన భుక్యా రవీందర్,సిరికొండ మండలం పెద్ద వాల్గోట్ కు చెందిన సిరసు అశోక్ ఉన్నారని పేర్కొన్నారు. వీరితో పాటు బాన్సువాడ మండలం తడ్కోల్‌కు చెందిన మహమ్మద్ అఫ్జల్ ఖాన్ కూడా ప్రస్తుతం యుద్ధ ప్రాంతంలో చిక్కుకున్నారని వివరించారు. ఇటీవల వాల్గోట్ లో అశోక్ కుటుంబాన్ని పరామర్శించిన విషయం తెలిసిందే.

వీరందరినీ క్షేమంగా స్వదేశానికి తీసుకువచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని తెలిపారు. రాష్ట్రంలోని ఎన్నారై విభాగం బృందం) ద్వారా ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని, ఇప్పటికే రష్యాలోని మాస్కోలో ఉన్న భారత రాయబార కార్యాలయానికి ఈ విషయంపై లేఖ రాసినట్లు వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం చేసుకుంటూ



బాధితులను సురక్షితంగా స్వదేశానికి రప్పించేందుకు అవసరమైన అన్ని ప్రయత్నాలు కొనసాగిస్తున్నామని తెలిపారు. యుద్ధ ప్రాంతంలో తమ కుటుంబ సభ్యులు చిక్కుకుపోవడంతో ఆందోళన చెందుతున్న కుటుంబాల బాధను అర్థం చేసుకుంటున్నామని, వారు అధైర్యపడవద్దని ఎమ్మెల్యే సూచించారు. బాధిత యువకులు క్షేమంగా తిరిగి వచ్చే వరకు వారి కుటుంబాలకు అండగా ఉంటామని, ప్రభుత్వం తరఫున నిరంతరం సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.

బాధిత యువకుల స్వదేశీ రాక కోసం రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలు ఫలించాలని, వారంతా క్షేమంగా తమ కుటుంబాల చెంతకు చేరాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.

ధర్పల్లి జిల్లా స్థాయి క్రీడా పోటీలు ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి

మాదకద్రవ్యాలు వదిలి.. మైదానం వైపు మళ్లించి..

క్రీడలతో ఉజ్వల భవిష్యత్తు.. విద్యార్థినులు

క్రీడల్లో ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి

రాణించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలి : ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి

క్రీడలు శారీరక దారుఢ్యంతో పాటు మానసిక ఉల్లాసం, స్నేహభావాన్ని పెంపొందిస్తాయి

మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి క్రీడల వైపు యువతను మళ్లించడమే ప్రభుత్వ లక్ష్యం

గెలుపోటములను సమానంగా స్వీకరించి, ప్రతి ఓటమి నుంచి పాఠం నేర్చుకోవాలి

నిజామాబాదు రూరల్,సిరికొండ ప్రజా జ్యోతి జిల్లాస్థాయిలో నిర్వహిస్తున్న క్రీడా పోటీల్లో వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థినులు పెద్ద ఎత్తున పాల్గొని తమ క్రీడా ప్రతిభను చాటుకోవడం, క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించడం అభినందనీయ మని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి పేర్కొన్నారు.బుధవారం ధర్పల్లి మండల కేంద్రంలోని చిమన్‌పల్లి మహాత్మా జ్యోతిబా పూలే బాలికల గురుకుల పాఠశాలలో నిర్వహించిన జిల్లాస్థాయి క్రీడా పోటీలకు ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై లాంఛనంగా ప్రారంభించారు. తొలుత సరస్వతీ దేవి చిత్రపటం వద్ద పూజలు నిర్వహించి, అనంతరం మహాత్మా జ్యోతిబా పూలే, సావిత్రిబాయి పూలే ఆదర్శ దంపతుల చిత్రపటాలకు నివాళు లర్పించారు. వారి ఆశయాలు, సేవలను నేటితరం విద్యార్థినులు ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. అనంతరం క్రీడా జ్యోతిని వెలిగించి పోటీలను ప్రారంభించారు. వివిధ పాఠశాలల నుంచి వచ్చిన క్రీడాకారిణులు ఎమ్మెల్యేకు గౌరవ వందనం సమర్పించగా, పాఠశాల యాజమాన్యం, స్థానిక నాయకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. విద్యార్థుల జీవితాల్లో క్రీడలకు ఎంతో ప్రాధాన్యత ఉందని, క్రీడల ద్వారా ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకోవచ్చని అన్నారు. క్రీడలు శారీరక దారుఢ్యాన్ని పెంపొందించడంతో పాటు మానసిక ఉల్లాసం, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, జ్ఞాపకశక్తి, స్నేహభావాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. చదువుతో పాటు క్రీడల్లోనూ విద్యార్థులు ప్రతిభ కనబరిచినప్పుడే సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు.యువతను మాదకద్రవ్యాలు, చెడు వ్యసనాలకు దూరంగా ఉంచి క్రీడా మైదానాల వైపు మళ్లించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం క్రీడాభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యతనిస్తూ కృషి చేస్తోందని తెలిపారు. విద్యార్థులు తమలోని ప్రతిభను గుర్తించి, నిరంతర సాధనతో రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించేలా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.క్రీడల్లో గెలుపోటములు సహజమని, విజయం సాధించిన వారు మరింత బాధ్యతతో ముందుకు సాగాలని, ఓటమి ఎదురైన వారు నిరుత్సాహపడకుండా తమ లోపాలను గుర్తించి సరిదిద్దుకోవాలని సూచించారు. ప్రతి ఓటమి ఒక కొత్త



పాఠాన్ని నేర్పుతుందని, అదే భవిష్యత్తు విజయాలకు పునాది అవుతుందని అన్నారు. క్రీడా స్ఫూర్తితో పోటీల్లో పాల్గొని, పరస్పర గౌరవం, ఐక్యతను చాటుకోవాలని విద్యార్థినులకు సూచించారు.ఈ ప్రాంత విద్యార్థినులు విద్యతో పాటు క్రీడల్లోనూ ప్రతిభ కనబరిచి నిజామాబాద్ జిల్లాకు, తెలంగాణ రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించి తమ తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, జిల్లాకు గర్వకారణంగా నిలవాలని కోరారు. విద్యార్థినులందరిపై సరస్వతీ మాత ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, సిబ్బంది, వివిధ పాఠశాలల నుంచి వచ్చిన క్రీడాకారిణులు, విద్యార్థినులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

పార్శ్వపుస్తకాలకు పరిమితం కాకుండా విస్తృతమైన జ్ఞానాన్ని పెంపొందించుకోవాలి

సిరికొండ, ప్రజా జ్యోతి సిరికొండ మండల కేంద్రంలోలని పీఎ యం శ్రీ తెలంగాణ ఆదర్శ పాఠశాల మరియుకళాశాలలో విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధి, భవిష్యత్తు లక్ష్యాల నిర్దేశం, ఉన్నత విద్యావకాశాలపై అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో పాఠశాల ప్రిన్సిపల్ గడ్డం రాజేష్ రెడ్డి ఆధ్వర్యంలో అంతర్జాతీయ స్థాయి ప్రముఖ నిపుణుల మార్గదర్శకత్వం అనే విశిష్ట కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి విశ్వతేజస్ సంస్థ నుండి ఎడ్యుకేషనల్ కౌన్సిలర్ మహిపాల్ హాజరై విద్యార్థులకు విలువైన మార్గదర్శకత్వం అందించారు.ఈ సందర్భంగా మహిపాల్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులు కేవలం పార్శ్వపుస్తకాలకే పరిమితం కాకుండా విస్తృతమైన జ్ఞానాన్ని, నూతన ఆలోచనా విధానాన్ని, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలంటే చిన్నతనం నుంచే స్పష్టమైన లక్ష్యాలను నిర్దేశించుకొని, వాటిని సాధించేందుకు నిరంతరం కృషి చేయాలని తెలిపారు. విద్యార్థులు తమ అభిరుచులు, ఆసక్తులు, సామర్థ్యాలను గుర్తించి సరైన విద్యా మరియు వృత్తి మార్గాన్ని ఎంచుకోవాలని వివరించారు. ఉన్నత విద్యకు అందుబాటులో ఉన్న వివిధ అవకాశాలు, భవిష్యత్తులో ఎంచుకోదగిన కెరీర్ మార్గాలు, పోటీ పరీక్షలకు సన్నద్ధత, నైపుణ్యాభివృద్ధి, వ్యక్తిత్వ వికాసం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. అపజయాలకు భయపడకుండా వాటిని విజయానికి మెట్లుగా భావించి పట్టుదల, క్రమశిక్షణ, నిరంతర సాధనతో ముందుకు సాగాలని విద్యార్థుల్లో స్ఫూర్తిని నింపారు.అనంతరం ప్రిన్సిపాల్ గడ్డం రాజేష్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థుల భవిష్యత్తు కేవలం తరగతి గది బోధనతోనే పరిపూర్ణం కాదని, వివిధ రంగాల్లో అనుభవం కలిగిన నిపుణుల మార్గదర్శకత్వం కూడా ఎంతో అవసరమని పేర్కొన్నారు.విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు ప్రపంచస్థాయి పరిజ్ఞానం, ఆధునిక ఆలోచనా విధానం, పోటీతత్వం, ఆత్మవిశ్వాసం పెంపొందించడమే తమ పాఠశాల ప్రధాన లక్ష్యమని తెలిపారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో



విశిష్ట అనుభవం కలిగిన నిపుణులను విద్యార్థులకు చేరువ చేయడం ద్వారా వారి ఆలోచనా పరిధిని విస్తరించి, భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించేలా ప్రోత్సహించాలనే సదుద్దేశంతో ఇలాంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు వివరించారు. పాఠశాల అనేది కేవలం విద్యను అందించే కేంద్రం మాత్రమే కాకుండా, భావి భారత పౌరులను తీర్చిదిద్దే పవిత్రమైన వేదిక అని, విద్యార్థుల ప్రతిభను వెలికితీసి వారి కలలకు రెక్కలు తొడగడమే నిజమైన విద్యాసేవ అని ఈ కార్యక్రమం చాటిచెప్పింది. పాఠశాల అభివృద్ధి, విద్యార్థుల విద్యా ప్రగతి, వారి ఉజ్వల భవిష్యత్తును తన ప్రధాన ఆశయంగా భావిస్తూ నిరంతరం వినూత్న కార్యక్రమాలకు శ్రీకారం చుడుతున్న ప్రిన్సిపాల్ గడ్డం రాజేష్ రెడ్డి కృషి ఈ సందర్భంగా అభినందనీయమని పలువురు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు నూతన విషయాలపై అవగాహన కలగడమే కాకుండా, తమ జీవిత లక్ష్యాల పట్ల స్పష్టత, ఉన్నత ఆశయాల పట్ల ఆసక్తి, సాధించాలనే తపన మరింత పెరిగాయి. విశ్వతేజస్ సంస్థ తరఫున విచ్చేసిన ఎడ్యుకేషనల్ కౌన్సిలర్ మహిపాల్ అందించిన అమూల్యమైన మార్గదర్శకత్వం విద్యార్థుల భవిష్యత్తుకు దిశానిర్దేశం చేస్తుందని పాఠశాల యాజమాన్యం ఆశాభావం వ్యక్తం చేసింది.

ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ గడ్డం రాజేష్ రెడ్డి, ఉపాధ్యాయ బృందం,విశ్వతేజస్ సంస్థ ఎడ్యుకేషనల్ కౌన్సిలర్ మహిపాల్ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

బ్యాంకులో చోరీకి యత్నించిన ముగ్గురు నిందితులను చాకచక్యంగా పట్టుకున్న బ్లూ కోల్ట్స్ సిబ్బంది -- నగదు రివార్డుతో అభినందించిన పోలీస్ కమిషనర్



ఆర్మూర్, (ప్రజా జ్యోతి) నవంబర్ 11: ఆర్మూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పెర్కిట్ ప్రాంతంలో శనివారం అర్ధరాత్రి సమయంలో ఇండియన్ బ్యాంక్ స్ట్రాంగ్ రూమ్‌లో చోరీ చేసేందుకు ప్రయత్నిస్తున్న మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ముగ్గురు నిందితులను విధి నిర్వహణలో ఉన్న ఆర్మూర్ పోలీస్ స్టేషన్ బ్లూ కోల్ట్స్ సిబ్బంది ఎస్. నాగరాజు , పి.సి : 426 , ఎన్. అశోక్ , పి.సి 1937 లు అప్రమత్తతతో, చాకచక్యంగా పట్టుకోవడం జరిగింది. బ్యాంకు వంటి కీలకమైన ఆర్థిక సంస్థలో చోరీకి యత్నిస్తున్న నిందితులను సకాలంలో గుర్తించి పట్టుకోవడం ద్వారా పెద్ద నేరం జరగకుండా సమర్థవంతంగా అడ్డుకున్న బ్లూ కోల్ట్స్ సిబ్బంది విధి నిర్వహణను పోలీస్ కమిషనర్ ప్రత్యేకంగా అభినందించారు.ఈ సందర్భంగా నేడు ఆర్మూర్ పోలీస్ స్టేషన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో నిజామాబాద్ పోలీస్ కమిషనర్ శ్రీ సాయి చైతన్య, ఐ.పి.యస్., సంబంధిత బ్లూ కోల్ట్స్ సిబ్బందికి నగదు రివార్డులు అందజేసి , వారి విధి నిర్వహణ పట్ల ప్రశంసలు వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ పోలీస్ సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉంటూ తమకు కేటాయించిన విధులను బాధ్యతాయుతంగా నిర్వహించాలని , రాత్రి వేళల్లో ప్రత్యేక నిఘా కొనసాగిస్తూ అనుమానాస్పద వ్యక్తులు , కార్యకలాపాలను గుర్తించి తక్షణమే స్పందించాలని సూచించారు. పోలీసుల అప్రమత్తత , సమయస్ఫూర్తి , విధి పట్ల అంకితభావం ప్రజల ఆస్తులు , ప్రాణాల రక్షణలో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు.ప్రజల భద్రతే ప్రధాన లక్ష్యంగా ప్రతి పోలీస్ సిబ్బంది అంకితభావంతో పనిచేయాలని , విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచే సిబ్బందిని పోలీస్ శాఖ ఎల్లప్పుడూ ప్రోత్సహిస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా ఆర్మూర్ ఎసిపి శ్రీ వెంకటేశ్వర రెడ్డి , ఆర్మూర్ ఎస్హెచ్ఓ శ్రీ చంద్రశేఖర్ రెడ్డి తదితరులు గలరు.

పదేళ్లు గడిచినా సొంత భవనానికి నోచుకోని గంగారం తండా గ్రామపంచాయతీ



గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి అధికారుల పరిశీలన

ఇందల్వాయి(ప్రజా జ్యోతి), నవంబర్ 11: ఇందల్వాయి మండల పరిధిలోని గంగారం తండా గ్రామపంచాయతీ ఏర్పడి పది సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ నేటికీ సొంత భవనానికి నోచుకోకపోవడంపై గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామపంచాయతీ భవన నిర్మాణం కోసం పలుమార్లు ప్రభుత్వానికి, సంబంధిత అధికారులకు విన్నవించినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి ఫలితం కనిపించలేదని గ్రామస్తులు పేర్కొంటున్నారు. ఈ విషయంపై స్పష్టత కోసం గ్రామ సర్పంచ్ సంగీత దిలీప్ డిపీఓను కలిసి దరఖాస్తు సమర్పించారు. స్పందించిన డీపీఓ, డీఎల్పీఓలను క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి నివేదిక అందించేందుకు గ్రామానికి పంపించినట్లు సర్పంచ్ తెలిపారు.గతంలో కూడా గ్రామపంచాయతీ భవన నిర్మాణం కోసం స్థల పరిశీలన చేసి, నిర్మాణానికి ముగ్గు పోసినప్పటికీ వివిధ కారణాలతో పనులు ముందుకు సాగలేదని గ్రామస్తులు వాపోతున్నారు. పది సంవత్సరాలుగా సొంత భవనం లేకపోవడంతో గ్రామపంచాయతీ పరిపాలనకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు.ఇప్పటికైనా ఉన్నతాధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి స్థలాన్ని ఖరారు చేసి, నిధులు మంజూరు చేసి భవన నిర్మాణానికి అనుమతులు కల్పించాలని సర్పంచ్ సంగీత దిలీప్, ఉపసర్పంచ్ ధూమ కోరారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, కారోబార్ తదితరులు పాల్గొన్నారు.

ధర్పల్లి మండలంలో పలు కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి

వివిధ కారణాలతో మృతి చెందిన కుటుంబాలకు ఎమ్మెల్యే అండ..

ధైర్యంగా ఉండాలని భరోసా

నిజామాబాదు రూరల్, సిరికొండ ప్రజా జ్యోతి ఆపదలో పార్టీ కార్యకర్తలు నాయకులకు అండగా నిలవడం తన బాధ్యతగా భావిస్తానని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి పేర్కొన్నారు. బుధవారం ధర్పల్లి మండలంలోని పలు గ్రామాల్లో వివిధ కారణాలతో మృతి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుల కుటుంబాలను ఎమ్మెల్యే పరామర్శించారు. ఈ సందర్భంగా మండలంలోని చల్లగర్ల గ్రామానికి చెందిన పార్టీ నాయకులు శ్రీధర్ కు ఇటీవల పితృవియోగం కలుగుగా.. వారి నివాసానికి వెళ్ళి పరామర్శించారు. ధైర్యంగా ఉండాలని అండగా ఉంటామని మనోధైర్యం కల్పించారు.

అనంతరం మండలంలోని మైలారం గ్రామానికి చెందిన కొలి రంజిత్ తండ్రి ఇటీవల మరణించగా వారి కుటుంబాన్నీ ఎమ్మెల్యే పరామర్శించారు. వారి కుటుంబానికి భగవంతుడు మనోధైర్యం ప్రసాదించాలని ప్రార్థించారు. ఈ సందర్భంగా వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ నాయకులు, ఆయా గ్రామాల సర్పంచులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



కొత్తపేట రైతుల భూముల సమస్య పరిష్కారానికి కృషి చేస్తా.. రెవెన్యూ మంత్రి పొంగులేటితో ఫోన్‌లో మాట్లాడిన ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి

అటవీ భూముల పరిధిలోకి వస్తున్నాయంటూ సాగు భూములకు అటవీశాఖ నోటీసులు ఇవ్వడంపై రైతుల ఆందోళన

సుమారు 100 మంది రైతులకు చెందిన 200 ఎకరాల భూముల సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లిన గ్రామస్తులు

రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, సమస్య పరిష్కారానికి అన్ని విధాలా కృషి చేస్తానని ఎమ్మెల్యే భరోసా

నిజామాబాదు రూరల్, సిరికొండ ప్రజా జ్యోతి నిజామాబాద్ రూరల్ మండలం కొత్తపేట, మల్కాపూర్(టీ) గ్రామాల్లో కొన్నేళ్లుగా సాగు చేసుకుంటున్న భూములను అటవీ భూములుగా పేర్కొంటూ అటవీశాఖ అధికారులు నోటీసులు జారీ చేయడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తూ..

తమ జీవనాధారమైన సాగు భూములను కోల్పోయే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు, తమ భూములను కాపాడి న్యాయం చేయాలని కోరుతూ నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డిని బుధవారం కలిశారు.స్థానిక సర్పంచ్ శ్రీధర్ గౌడ్, మల్కాపూర్ (టి) సర్పంచ్ ప్రకాష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎల్లయ్య, పార్టీ మండల అధ్యక్షులు జనార్ధన్,కుమార్ రెడ్డి ల నేతృత్వంలో గ్రామస్తులు ఎమ్మెల్యేను కలిసి తమ సమస్యను వివరించారు. ఎన్నో ఏళ్లుగా తమ ఆధీనంలో ఉన్న భూములను సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నామని, ప్రస్తుతం అటవీ భూముల పరిధిలోకి వస్తున్నాయంటూ అధికారులు నోటీసులు ఇవ్వడం వల్ల తమ భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని రైతులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. సుమారు 100 మంది రైతులకు చెందిన దాదాపు 200 ఎకరాల భూములకు సంబంధించి ఈ సమస్య ఉన్నట్లు వివరించారు.గ్రామస్తుల సమస్యను సావధానంగా విన్న ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి సానుకూలంగా స్పందించారు. రైతులు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, వారి సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని భరోసా ఇచ్చారు.

ఈ విషయంపై ఎమ్మెల్యే తక్షణమే రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో ఫోన్‌లో మాట్లాడి రైతులు ఎదుర్కొంటున్న సమస్యను వివరించారు. రైతులకు న్యాయం జరిగేలా సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. అవసరమైతే ఈ సమస్యను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి కూడా తీసుకెళ్లి రైతులకు న్యాయం జరిగేలా కృషి చేస్తానని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. రైతుల భూముల విషయంలో



చట్టపరమైన, ప్రభుత్వపరమైన అంశాలను పరిశీలించి సమస్యకు పరిష్కారం చూపేందుకు తన వంతు ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు.రైతుల సమస్యను ఎమ్మెల్యే తక్షణమే స్పందించి రాష్ట్ర రెవెన్యూ మంత్రి దృష్టికి తీసుకెళ్లడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. తమ సమస్య పరిష్కారమవుతుందనే ఆశాభావాన్ని వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

రైతు గర్జన సభకు వెళ్తూ బాల్కొండ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయానికి చేరుకున్న కేటీఆర్



బాల్కొండ, (ప్రజా జ్యోతి) నవంబర్ 11:రైతు గర్జన సభలో పాల్గొనేందుకు నిర్మల్ వెళ్తున్న BRS పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ మార్గమధ్యలో టీ బ్రేక్ కోసం బాల్కొండ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి, జిల్లా మరియు నియోజకవర్గ ఇంచార్జ్‌లు, ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు,బి ర్ ఎస్ పార్టీ శ్రేణులు కేటీఆర్ గారికి ఘన స్వాగతం పలికారు.అనంతరం కాసేపు ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి జిల్లా మరియు నియోజకవర్గ ఇంచార్జ్‌లతో కేటీఆర్ జిల్లా రాజకీయ పరిస్థితులు, పార్టీ వ్యవహారాలపై చర్చించారు.

ఒకే సమయంలో రెండు రాష్ట్రాల సమ్మిట్‌లు

హైదరాబాద్ : తెలుగు రాష్ట్రాల మధ్య పారిశ్రామిక , పెట్టుబడుల సాధనలో సరికొత్త పోటీ వాతావరణం నెలకొంది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ప్రభుత్వాలు దాదాపు ఒకే సమయంలో మెగా పెట్టుబడుల సదస్సులు నిర్వహిస్తున్నాయి. తెలంగాణలోని రేవంత్ రెడ్డి సర్కారు హైదరాబాద్ వేదికగా నవంబర్ 12 నుంచి 14 వరకు మూడు రోజుల పాటు భారత్ సమ్మిట్ నిర్వహిస్తుండగా.. అటు ఆంధ్రప్రదేశ్‌లో చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం నవంబర్ 12, 13 తేదీల్లో విశాఖపట్నం వేదికగా ప్రతిష్టాత్మక 31వ సీఐఐ భాగస్వామ్య సదస్సును నిర్వహిస్తోంది. రెండు రాష్ట్రాల సదస్సుల పేర్లు, వేదికలు వేరైనా.. వాటి అంతిమ లక్ష్యం మాత్రం ప్రపంచ పారిశ్రామిక దిగ్గజాలను ఆకర్షించి, వేల కోట్ల రూపాయల పెట్టుబడులను ఒడిసిపట్టడమే.ఒకే సమయంలో రెండు భారీ సమ్మిట్‌లు జరగనుండటంతో సహజంగానే కార్పొరేట్ వర్గాల్లో, మీడియాలో పోలికలు మొదలయ్యాయి. ఏ సమ్మిట్‌కు ఎలాంటి గ్లోబల్ దిగ్గజాలు హాజరవుతున్నారు? ఏ రాష్ట్రానికి ఎన్ని లక్షల కోట్ల విలువైన అవగాహన ఒప్పందాలు కుదురుతున్నాయి? అన్న విషయాలపై అంచనాలు సాగుతున్నాయి. హైదరాబాద్ సమ్మిట్‌కు అంతర్జాతీయ ప్రతినిధులతో పాటు జాతీయ స్థాయి కార్పొరేట్ నెట్‌వర్క్‌ను కాంగ్రెస్ ప్రభుత్వం ఆహ్వానిస్తుండగా.. విశాఖ సదస్సుకు 59 దేశాల ప్రతినిధులు, 15 మంది విదేశీ మంత్రులు, భారత ఉపరాష్ట్రపతి, కేంద్ర వాణిజ్య మంత్రితో పాటు సుమారు 1,250 మందికి పైగా ప్రముఖులను రప్పించేలా ఏపీ ప్రభుత్వం భారీ నెట్‌వర్క్‌ను రంగంలోకి దించింది. పారిశ్రామికవేత్తలు సైతం హైదరాబాద్ నుంచి విశాఖకు, విశాఖ నుంచి హైదరాబాద్‌కు తమ ప్రతినిధులను సర్దుబాటు చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.ఈ పరిణామాన్ని కేవలం ఆధిపత్య పోరాటంగా చూడటం కంటే.. ప్రాంతీయ ఆర్థిక వికాసానికి దారితీసే ఆరోగ్యకరమైన పోటీ గా భావించవచ్చు. ఒకప్పుడు చంద్రబాబు నాయుడు హైదరాబాద్‌ను ఐటీ కేంద్రంగా నిలబెట్టినప్పుడు పోటీ లేని వాతావరణం ఉండేది. కానీ ఇప్పుడు విభజిత ఆంధ్రప్రదేశ్‌ను పునర్నిర్మించే సంకల్పంతో నవ్యాంధ్ర వేగంగా అడుగులు వేస్తుంటే.. దశాబ్దాలుగా ఉన్న మెట్రో నగర అనుకూలతను, ఫ్యూచర్ సిటీ కాన్సెప్ట్‌ను మరింత ముందుకు తీసుకెళ్లేందుకు తెలంగాణ ప్రభుత్వం దూకుడు ప్రదర్శిస్తోంది. తెలంగాణ గ్రీన్ ఫీల్డ్ భారత్ ఫ్యూచర్ సిటీ , ఏఐ, ఫార్మా రంగాల్లో పట్టు నిలుపుకోవాలని ప్రయత్నిస్తుంటే.. ఏపీ తన సుదీర్ఘ తీరప్రాంతం, పోర్టులు, స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ , సెమికండక్టర్లు, పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టులతో పోటీ పడుతోంది.పోటీ ఎంత బలంగా ఉంటే పెట్టుబడిదారులకు అంత మేలు జరుగుతుందన్నది మార్కెట్ సూత్రం. సింగిల్ విండో అనుమతులు, పారదర్శక పారిశ్రామిక రాయితీలు, మౌలిక వసతుల కల్పనలో ఏ రాష్ట్రం మెరుగైన ఆఫర్లు ఇస్తుందనే అంశాన్ని పరిశ్రమలు బేరీజు వేసుకుంటాయి. గతంలో కేవలం ఒకే నగరానికో లేదా ఒకే ప్రాంతానికో పరిమితమైన పరిశ్రమలు.. ఇప్పుడు హైదరాబాద్‌తో పాటు విశాఖ, అమరావతి, రాయలసీమ వంటి ద్వితీయ శ్రేణి నగరాలకు కూడా విస్తరించే వెసులుబాటు కలుగుతుంది. రెండు ప్రభుత్వాల విధానాలలో పారదర్శకత పెరగడానికి, పరిపాలనా జాప్యాన్ని నివారించేందుకు ఈ ఆరోగ్యకరమైన పోటీ ఒక శక్తివంతమైన సాధనంగా పనిచేస్తుంది. రెండు రాష్ట్రాల మధ్య నెలకొన్న ఈ పెట్టుబడుల సమరం అంతిమంగా తెలుగు సమాజానికి, ఉపాధి కోసం ఎదురుచూస్తున్న లక్షలాది మంది నిరుద్యోగ యువతకే ప్రయోజనం చేకూర్చనుంది.

కాంగ్రెస్‌కు పరీక్షగా ఉద్యోగుల అసంతృప్తి!

హైదరాబాద్ : తెలంగాణలో రెండో వేతన సవరణ సంఘంనివేదిక అమలు ఆలస్యం అధికార కాంగ్రెస్ పార్టీకి రాజకీయంగా మరో సవాల్‌గా మారుతోంది. ఇప్పటికే పీఆర్సీ కోసం ఎదురుచూస్తున్న ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు.. ప్రభుత్వ తీరుపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఈ ప్రభావం రాబోయే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలపై పడే అవకాశాలున్నాయనే చర్చ రాజకీయ వర్గాల్లో మొదలైంది. తెలంగాణలో రెండో పీఆర్సీ ప్రక్రియ ప్రారంభమై మూడేళ్లు దాటుతున్నా.. ఇప్పటివరకు నివేదికపై స్పష్టత రాకపోవడం ఉద్యోగుల్లో ఆందోళనకు కారణమవుతోంది. 2023 అక్టోబర్‌లో రెండో పీఆర్సీని ఏర్పాటు చేయగా.. ఆరు నెలల్లో సిఫార్సులు అందించాల్సి ఉంది. అయితే గడువు దాటినా నివేదిక పెండింగ్‌లోనే ఉండటంతో ఉద్యోగ సంఘాలు పలుమార్లు ప్రభుత్వాన్ని ప్రశ్నించాయి.ఈ ఏడాది మే 2న ఉద్యోగ సంఘాల ప్రతినిధులతో సమావేశమైన సీఎం రేవంత్ రెడ్డి.. పీఆర్సీ నివేదికను త్వరగా అందించాలని అధికారుల కమిటీని ఆదేశించినట్లు ప్రకటించారు. నివేదిక ఆధారంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు. అనంతరం సెప్టెంబర్ 18లోగా నివేదిక సమర్పించాలని ప్రభుత్వం గడువు విధించగా.. నవంబర్ నాటికీ ఉద్యోగుల ప్రధాన డిమాండ్ పరిష్కారం కాలేదనే అసంతృప్తి కొనసాగుతోంది.పీఆర్సీ నివేదికను వెంటనే విడుదల చేసి అమలు చేయాలని తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులు, గెజిటెడ్ అధికారులు, ఉపాధ్యాయులు, కార్మికులు, పెన్షనర్ల జాయింట్ యాక్షన్ కమిటీ (డిమాండ్ చేస్తోంది. 51 శాతం ఫిట్‌మెంట్‌తో 2023 జులై 1 నుంచి కొత్త వేతనాలను అమలు చేయాలని కోరుతోంది.దీంతో పాటు పెండింగ్ బిల్లుల చెల్లింపుల కోసం ప్రస్తుతం నెలకు కేటాయిస్తున్న రూ.1,000 కోట్లను రూ.2,000 కోట్లకు పెంచాలని, పాత పెన్షన్ విధానం పునరుద్ధరణపై కమిటీ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తోంది. ఉద్యోగుల పెండింగ్ బిల్లుల విలువ రూ.10 వేల కోట్లకు పైగా ఉందని జేఏసీ నేతలు చెబుతున్నారు.నవంబర్ 6న హైదరాబాద్‌లోని టీజీవో భవన్‌లో జరిగిన విస్తృత స్థాయి సమావేశంలో ఉద్యోగుల సమస్యలపై చర్చించారు. దీపావళి తర్వాత ఆందోళన కార్యాచరణ ప్రకటించాలని నిర్ణయించినట్లు సమాచారం.

ప్రస్తుతం ఈ ఉద్యోగుల అసంతృప్తి కాంగ్రెస్ పార్టీకి రాజకీయంగా కీలకంగా మారుతోంది. మహబూబ్‌నగర్-రంగారెడ్డి-హైదరాబాద్, వరంగల్-ఖమ్మం-నల్గొండ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ నియోజకవర్గాల్లో ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు ఓటర్లుగా ఉండటం ప్రాధాన్యత సంతరించుకుంది.ఈ రెండు నియోజకవర్గాల పరిధిలో నాలుగు లక్షలకు పైగా ఉద్యోగులు, పెన్షనర్లు, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ సిబ్బంది గ్రాడ్యుయేట్లుగా ఉన్నారని జేఏసీ నేతలు పేర్కొంటున్నారు. వీరిలో గణనీయమైన సంఖ్యలో ఇప్పటికే ఓటర్లుగా నమోదు చేసుకునేందుకు దరఖాస్తు చేసుకున్నారని చెబుతున్నారు.పీఆర్సీ అమలు సహా తమ డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించకపోతే కాంగ్రెస్ అభ్యర్థులకు వ్యతిరేకంగా ఓటు వేయడమే కాకుండా.. వ్యక్తిగత స్థాయిలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రచారం చేస్తామని కొందరు ఉద్యోగులు హెచ్చరిస్తున్నట్లు సమాచారంఅధికారంలోకి వచ్చిన తర్వాత ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తామని కాంగ్రెస్

అక్రమంగా తరలిస్తున్న 38 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం పట్టివేత

బొలెరో వాహనం స్వాధీనం.. డ్రైవర్ పోలీసుల అదుపులో



నిజామాబాద్ నుంచి ధర్మాబాద్‌కు అక్రమంగా తరలిస్తున్న 38 క్వింటాళ్ల పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్ (పీడీఎస్) బియ్యాన్ని ఎన్ఫోర్స్‌మెంట్ అధికారులు పట్టుకున్నారు. ఈ ఘటనలో బియ్యంతో పాటు రవాణాకు ఉపయోగించిన బొలెరో వాహనాన్ని స్వాధీనం చేసుకుని, డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నారు.విశ్వసనీయ సమాచారం మేరకు నవీపేట ఎన్ఫోర్స్‌మెంట్ డిప్యూటీ తహసీల్దార్ పవన్ కుమార్, నవీపేట పోలీసులతో కలిసి బుధవారం బాసర ఎక్స్‌రోడ్డు వద్ద వాహనాల తనిఖీలు చేపట్టారు.ఈ క్రమంలో అనుమానాస్పదంగా వెళ్తున్న బొలెరో వాహనాన్ని తనిఖీ చేయగా, అందులో 38 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం ఉన్నట్లు గుర్తించారు. దీంతో వెంటనే బియ్యంతో పాటు వాహనాన్ని స్వాధీనం చేసుకుని డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నారు.
అనంతరం పట్టుబడిన బియ్యం, వాహనం, డ్రైవర్‌ను తదుపరి చర్యల నిమిత్తం నవీపేట పోలీస్ స్టేషన్‌కు అప్పగించినట్లు ఎన్ఫోర్స్‌మెంట్ డిప్యూటీ తహసీల్దార్ పవన్ కుమార్ తెలిపారు.

బోధన్‌లో మూడు రోజుల పాటు అంతర్ పాఠశాలల క్రీడా వారోత్సవాలు



ప్రారంభించనున్న ప్రభుత్వ సలహాదారు, ఎమ్మెల్యే పొద్దుటూరి సుదర్శన్ రెడ్డి

బోధన్ మండలంలోని అర్బన్, రూరల్ ప్రాంతాలకు చెందిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీయడంతో పాటు వారిలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించే లక్ష్యంతో అంతర్ పాఠశాలల క్రీడా వారోత్సవాలను నిర్వహించనున్నట్లు మండల విద్యాధికారి నాగయ్య తెలిపారు.ఈ నెల నవంబర్ 12 నుంచి 14వ తేదీ వరకు మూడు రోజుల పాటు బోధన్ పట్టణంలోని విజయ మేరీ ఉన్నత పాఠశాల ఆవరణలో ఈ క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు.నవంబర్ 12వ తేదీ ఉదయం 10 గంటలకు జరిగే ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ సలహాదారు, బోధన్ ఎమ్మెల్యే పొద్దుటూరి సుదర్శన్ రెడ్డి హాజరై క్రీడా వారోత్సవాలను ప్రారంభించనున్నారు. విద్యార్థుల్లో క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందించడం, ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి ప్రోత్సహించడం ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశమని మండల విద్యాధికారి తెలిపారు. విద్యతో పాటు క్రీడలు కూడా విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు.

సస్పెన్షన్ లో రిటైర్మెంట్...

విజయవాడ : ఆంధ్రప్రదేశ్ కేడర్‌కు చెందిన 1996 బ్యాచ్ సీనియర్ ఐపీఎస్ అధికారి, అడిషనల్ డీజీపీ ఎన్. సంజయ్‌కు రాష్ట్ర ప్రభుత్వం షాక్ ఇచ్చింది. నిధుల దుర్వినియోగం, అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న ఆయన సస్పెన్షన్‌ను మరోసారి పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఆయన వయోపరిమితి ప్రకారం పదవీ విరమణ పొందే 2027 మార్చి 31వ తేదీ వరకు లేదా ఆయనపై ఉన్న క్రిమినల్ విచారణ పూర్తయ్యే వరకు ఏది ముందైతే అది సస్పెన్షన్ వేటు కొనసాగుతుందని స్పష్టం చేసింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి. సాయిప్రసాద్ అధికారిక జీవో జారీ చేశారు.గత ప్రభుత్వ హయాంలో ఏపీ సీఐడీ అడిషనల్ డీజీపీగా, అలాగే విపత్తు నిర్వహణ-అగ్నిమాపక సేవల శాఖ డీజీగా పనిచేసిన సమయంలో సంజయ్ భారీగా

తాగునీటి సరఫరాకు ముందస్తు చర్యలు



ఎండాకాలానికి ముందే తాగునీటి భద్రతపై దృష్టి!

ప్రజాజ్యోతి,ఏర్గట్ల:రానున్న రోజుల్లో ఎల్‌నినో ప్రభావంతో ఎండల తీవ్రత పెరిగి వాతావరణ పరిస్థితుల్లో మార్పులు చోటుచేసుకునే అవకాశాలను దృష్టిలో ఉంచుకుని నాగేంద్రనగర్ గ్రామపంచాయతీ ముందస్తు చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా గ్రామంలోని తాగునీటి ట్యాంకులు, ఓవర్‌హెడ్ సర్వీస్ రిజర్వాయర్లకు నీటిని సరఫరా చేసే మోటార్లకు అవసరమైన కెపాసిటర్లను ఏర్పాటు చేశారు. మోటార్లు సక్రమంగా పనిచేస్తూ నీటి సరఫరాలో అంతరాయం కలగకుండా ఈ చర్యలు చేపట్టినట్లు సర్పంచ్ సందె రంజిత్ తెలిపారు. వేసవిలో నీటి అవసరాలు పెరిగే నేపథ్యంలో మోటార్లు, ట్యాంకులు, పైపులైన్ల పనితీరును నిరంతరం పర్యవేక్షిస్తామని పేర్కొన్నారు. గ్రామ ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు నిర్వహణ చర్యలు తీసుకుంటూ ప్రతి ఇంటికీ తాగునీరు అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని సర్పంచ్ సందె రంజిత్ తెలిపారు.

మిల్లర్ల సిండికేట్‌తో రైతులకు నష్టం!



నెల రోజుల వ్యవధిలోనే సన్న ధాన్యం ధరలకు భారీ కోత.. అధికారుల జోక్యానికి రైతుల విజ్ఞప్తి

ప్రజాజ్యోతి, ఏర్గట్ల:ఆరుగాలం కష్టపడి పండించిన వరి ధాన్యానికి గిట్టుబాటు ధర లభించక రైతులు నష్టపోతున్నారని, మిల్లర్లు సిండికేట్‌గా మారి ధరలను తగ్గించి కొనుగోలు చేస్తున్నారని యువ రైతు ఇజాప రవీందర్, ఉపసర్పంచ్ ఫోరమ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మూడ్ దయానంద్ ఆవేదన వ్యక్తం చేశారు.ఈ మేరకు ఏర్గట్ల తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ మల్లయ్యకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రస్తుతం మిల్లర్లు క్వింటాల్ వరి ధాన్యాన్ని రూ.2,900 నుంచి రూ.3,300కే కొనుగోలు చేస్తున్నారని తెలిపారు. నెల రోజుల క్రితం వరకు క్వింటాల్ సన్న ధాన్యాన్ని రూ.4,000 నుంచి రూ.4,500 వరకు కొనుగోలు చేసిన వ్యాపారులు, ప్రస్తుతం ధరలు ఒక్కసారిగా తగ్గించడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని పేర్కొన్నారు.ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినప్పటికీ, అక్కడ కాంటాలు, హమాలీలు అందుబాటులో లేకపోవడంతో రైతులు దళారులను ఆశ్రయించి తక్కువ ధరలకు ధాన్యం విక్రయించాల్సి వస్తోందన్నారు.అధికారులు వెంటనే స్పందించి కొనుగోలు కేంద్రాల్లో కాంటాలు, హమాలీలను ఏర్పాటు చేయాలని, క్వింటాల్‌కు రూ.4,000 నుంచి రూ.4,500 వరకు ధర కల్పించి రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేయాలని వారు కోరారు.

ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రభావం

మహబూబ్ నగర్ : తెలంగాణలో త్వరలో జరగనున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు అధికార కాంగ్రెస్ పార్టీకి అగ్నిపరీక్షగా మారే సంకేతాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ సిబ్బంది సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం చూపుతున్న అలసత్వం.. ముఖ్యంగా రెండో వేతన సవరణ కమిషన్ (పీఆర్సీ) అమలుపై నెలకొన్న ప్రతిష్టంభన ఉద్యోగ వర్గాల్లో తీవ్ర అసంతృప్తికి కారణమవుతోంది. తమ చిరకాల డిమాండ్లను నెరవేర్చకపోతే ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులకు వ్యతిరేకంగా ఓటు వేయడమే కాకుండా, స్వయంగా ప్రచారం చేసి గుణపాఠం చెబుతామని ఉద్యోగ సంఘాలు హెచ్చరిస్తుండటం రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశమవుతోందిప్రస్తుతం మహబూబ్‌నగర్- రంగారెడ్డి- హైదరాబాద్, అలాగే వరంగల్- ఖమ్మం- నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గాల్లో ఎన్నికల వేడి మొదలైంది. ఈ రెండు నియోజకవర్గాల పరిధిలోని ఆరు జిల్లాల్లో కలిపి సుమారు నాలుగు లక్షల మందికి పైగా ఉద్యోగులు, పెన్షనర్లు, కాంట్రాక్ట్ సిబ్బంది గ్రాడ్యుయేట్లుగా ఉన్నారు. ఇప్పటికే పెద్ద సంఖ్యలో ఉద్యోగులు ఓటర్లుగా నమోదు చేసుకున్నారు. పట్టభద్రుల స్థానాల్లో ఫలితాలను తారుమారు చేయగల సంఖ్యాబలం వీరికి ఉండటంతో, ఉద్యోగ వర్గాల అసహనం నేరుగా ఫలితాలపై ప్రభావం

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s SAI KRISHNA PUBLICATIONS, Owned by M/s SAI KRISHNA PUBLICATIONS, Printed at – Sree Seshasai Enterprises, Plot No.98/1, Co-operative Industrial Estate, IDA Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri District, Telangana. Published at H.No.3-5-182, Kotagally, Ushaprasad Multiplex back side, Nizambad District-503001, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2010/35558 Phone No. 9440231967